VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

700406

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

7 సంపుటి] విజయవాడ • 23 ఫిబ్రవరి 1959 • సోమవారం [సంచిక 332

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1
RECHLAB'S Iris INK

అమెరికా దుష్టపన్నాగానికి ఇరాక్ గొడ్డలిపెట్టు

బాగ్దాద్, ఫిబ్రవరి 21

ఇరాక్‌లో అమెరికన్ ప్రయివేటు పెట్టుబడులను గురించి అమెరికా ప్రతిపాదించిన ఒక ఒడంబడికను ఇరాక్ ప్రభుత్వం తృణీకరించింది. ఇరాక్ సంపూర్ణస్వాతంత్ర్యానికి ఈ ప్రతిపాదన భంగకరంగా ఉన్నదని ఆర్థికశాఖమంత్రి ప్రకటించారు.

యుద్ధప్రమాద నివారణకు మార్గాన్వేషణ రాజకీయవేత్తల ధర్మం

మాక్మిలన్ గౌరవార్థం కృశ్చేవ్ చేసిన విందులో ఉభయప్రధానుల ఉద్ఘాటన

5 లక్షలమంది శ్రమదానం

కేరళలో

తిరువనంతపురం, ఫిబ్రవరి 20

కేరళరాష్ట్రంలో జనవరిలో జరిగిన ఇరిగేషన్ వారోత్సవం సందర్భంలో రాష్ట్రమంతటా మొత్తం 5 లక్షలమంది ప్రజలు శ్రమదానం చేశారు.

వీరంతా 400 మైలర్ ఇరిగేషన్ పథకాల నిర్మాణంలో పాల్గొన్నారు.

ఈ పథకాల నిర్మాణం పూర్తియితే, 55 వేల ఎకరాలభూమి సాగులోకి వస్తుంది. 7 వేల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండుతాయి.

'మద్యపాన నిషేధం రద్దుచేయండి'

కానసముండలిలో పలువురు సభ్యుల సూచన

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

శాసన 'చార్జీలను పెంచటంకన్నా మద్యపాన నిషేధం రద్దుచేయడం చాలా మంచిది' అని కానసముండలిలో రోడ్డు రవాణా జాతీయకరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో కమ్యూనిస్టు, సోషలిస్టు సభ్యులు పలువురు సూచించారు.

రవాణాశాఖమంత్రి చర్చకు సమాధానమిస్తూ ఈ సూచనను తిరస్కరించారు. కేవలప్రజలకు మేలు చేకూర్చటంకోసం మద్యపాన నిషేధం అమలు జరుపుతున్నామని చెప్పారు.

పోస్టు బంట్రోతుగా మొదటి స్త్రీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 20

భారతదేశం అంతటిలోకి మొట్టమొదటి స్త్రీ పోస్టుబంట్రోతు తిరువనంతపురం వైద్యకళాశాల పోస్టాఫీసులో నేడు పని ప్రారంభించింది.

మాస్కోలో సంభాషణలు ప్రారంభం

మాస్కో, ఫిబ్రవరి 21

"పరస్పర విశ్వాసానికీ, లేదా ఒక ఒడంబడికకూ, తగిన ప్రాతిపదికలను ఏర్పరచడమూ, లేక ఇంకే విధంగా సయినా యుద్ధ ప్రమాదాన్ని తగ్గించడమూ, రాజకీయ వేత్తల విధ్యుక్త ధర్మమ"ని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు మాస్కో క్రెమ్లిన్ భవనంలో సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ తన గౌరవార్థం యిచ్చిన గొప్ప విందులో ప్రసంగిస్తూ అన్నారు.

మాక్మిలన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు

"ఈనాడు సాంప్రదాయిక ఆయుధాలనూ, అణ్వాయుధాలనూ తయారు చేయడానికి ఉభయపక్షాలూ వినియోగమవుతూన్న శక్తినంతటినీ ప్రజాశ్రేయస్కర కార్యకలాపాలకు మళ్లించగలిగినట్లయితే, శాంతియుత ఉత్పత్తి స్థాయి ఎన్ని రెట్లు పెరిగిపోగలదో మనం ఊహించలేము.

"ఇదేదో సులభమైన పని అని నేను భావించట్లేదు. అయినప్పటికీ అందుకు ప్రయత్నించేద్దాం. ఈలోగా, మీరూ నేనూ, ఇందుకు సంబంధించిన తదితర ప్రభుత్వాలూ, ప్రమాదభరితమైన మార్గాన్నే వీలైనంతకుండా ఉండడానికి ప్రయత్నిద్దామా?

సోవియట్ సాధించిన అభివృద్ధికి ప్రశంస

అనేక రంగాలలో సోవియట్ సాధించిన అభివృద్ధిని ప్రశంసిస్తూ మాక్మిలన్ మొదట కొంతమట్లాడారు. ఉత్పత్తి విషయంలో ప్రపంచంలోని తక్కిన దేశాలతో సోవియట్ పోటీపడడం గురించి కృశ్చేవ్ చేసిన ప్రకటనలను ప్రస్తావించి ఆయన యిలా అన్నారు.

"ఈ విధంగా పోటీ పడడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మరొకలాంటి పోటీకన్నా దీనినే మేము అభిలషిస్తాము. ఈ పోటీలో ఇతర విషయాలెలా ఉన్నా, మొదటి స్థానాన్ని అందుకోలేకపోయినప్పటికీ ఓడిపోవడం అనే సమస్యే ఉండదు.

"బ్రిటన్‌లో కూడా సమాజంలో అన్ని అంతస్తులలోనూ విశ్వాసాభివృద్ధికి గత 15 ఏళ్లలోనూ అనేక విషయాలను సాధించాము.

"సంప్రదాయసిద్ధమయిన మా జీవన విధానాలనూ, పరిపాలనా పద్ధతులనూ పదిలపరుచుకో దలచుకొంటున్నాము. మాకూ, మా ప్రజలకూ ఇవే శ్రేయస్కరమయినవని మా నమ్మకం.

సామ్రాజ్యవాదం మిగిలేదట

"ఇదే కాలంలో అంతర్జాతీయ రంగంలోకూడా గొప్ప మార్పులు జరిగాయి. సామ్రాజ్యవాదం అనేది గత చరిత్రలోని ఒక ఘట్టం అయిపోయింది. బ్రిటనుకు చెందిన సామ్రాజ్యం ఒక కామన్వెల్త్‌గా మారిపోయింది. నేటికీ తన్ని అధీన ప్రాంతాలు బ్రిటనుకు ఇతర ప్రాంతాల్లో మిగిలి ఉన్నాయి. అయితే, అక్కడి ప్రజలు స్వాతంత్ర్యానికి సన్నద్ధులు కాగానే బ్రిటన్ ఆ ప్రాంతాలకు స్వాతంత్ర్యాన్నిస్తుంది. అంతకన్నా ముందే వాటికి స్వాతంత్ర్యం ఇవ్వడం అరాచకాన్ని ప్రోత్సహించడమే అవుతుంది.

"అందువల్ల, మా జీవన విధానాలతోనూ, మా ఆర్థిక వ్యవస్థతోనూ, లేదా మా మిత్రదేశాలతోనూ, ఇతర దేశాలు పోటీపడకామంటే మా కేమీ భయంలేదు. అలాంటి పోటీవల్ల సత్ఫలితాలే ఉంటాయిగాని మరొకటి ఉండదనే నేననుకుంటాను. సోవియట్ సాధించిన విజయాలను నేను అభినందిస్తున్నాను.

"అయితే మరొకరంగం ఉంది. ప్రచ్ఛన్న యుద్ధరంగం. ఆ రంగంలో కూడా ఇప్పుడు పోటీఉంది. ఈ పోటీ అంతరించి పోవాలనేదే హృదయపూర్వక అభిలాష.

"అంటే, బుద్ధిపూర్వకంగా జరిగే దురాక్రమణ చర్యలంటే భయంకొద్దీ ఇలా అంటున్నానని అనుకోవద్దు. మీకు కూడా అలాంటి భయంలేదనే ఆశిస్తున్నాను. ఆ ధునిక పరిస్థితుల్లో అగ్రరాజ్యాల మధ్య పరస్పర దురాక్రమణ చర్యలు జరిగినట్లయితే, కనీస పక్షాన అది ఆత్మహత్యా సదృశమయిన అవివేకంతప్ప మరొకటి కాదు.

ఇదే సమయంలో ఒక పొరపాటు కారణంగానో, గందరగోళం వల్లనో యుద్ధం మొదలుపడే ప్రమాదాన్ని విస్మరించడం కూడదు. ఆ ప్రమాదాన్ని విస్మరించడం ఘోర అనర్థకం కాగలదు.'

కృశ్చేవ్ ప్రసంగం

ఈవిందులో కృశ్చేవ్ చేసిన ప్రసంగంలో ఈ దిగువ అంశాలున్నవని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

"మంచుగడ్డలాగా పేరుకుపోయిన ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని సడలించి, వివిధదేశాలమధ్య పరస్పర సంబంధాల్లో సౌహార్దాన్ని ప్రవేశపెట్టడానికి ఏమిచేయాలో మాక్మిలన్‌నూ నేనూ ఆలోచించవలసి ఉంది.

"దీనికే గనుక సాధించగలిగితే, వివిధదేశాల మధ్య సంబంధాలు మెరుగుకాడానికీ, అనేక ముఖ్యఅంతర్జాతీయ సమస్యల పరిష్కారానికీ ప్రస్తుతం ప్రతిబంధకంగా ఉన్న అనేక చిక్కులు తొలగిపోగలవు. సోవియట్‌కి మీరాకకూడా పరిస్థితులు కొంత సరళమవ్వడానికి ఒక నిదర్శనం"

అంతకుముందు కృశ్చేవ్ తన ప్రసంగంలో ఇలా అన్నారు

"యుద్ధప్రమాదం అనేదేమీలేకుండా ప్రబలం తమ సర్వశక్తులను పూర్తిగా శాంతియుత కార్యకలాపాలకే అంకితం చేసుకోగోరుతున్నారు. ఇందుకు అటంకంగా ఉన్నవాటిని పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వాలు కొత్తగా కృషిచేయాలని అన్నిదేశాల ప్రజలూ ఆకాంక్షతో ఎదురుచూస్తున్నారు.

"మనం ఒండొరులకు ఇంకా బాగా అర్థంచేసుకోవాలి. మన ఉభయదేశాల ప్రజల కీర్తి ప్రతిష్ఠలకు అనుగుణమైన విధంగా ప్రపంచ శాంతిసాధనకు మనం దోహదం కూర్చాలి.

"సోవియట్‌లో మీకు మా సుస్వాగతం.

"వివిధదేశాల రాజకీయవేత్తలమధ్య ముఖాముఖి సంభాషణలూ, సమావేశాలు జరగడం చాల ప్రయోజనకరమనేదే మొదటినుండీ - ఇప్పుడూకూడా సోవియట్ విశ్వాసం.

"అంతర్జాతీయ సంబంధాల్లో తగాదాలను పరిష్కరించేందుకూ, ఉద్రేకాలను తగ్గించేందుకూ ఇది చాల మంచిమార్గమని రుజువయింది.

"సోవియటుకు మీ రాక బ్రిటన్

(మిగతా 4 వ పేజీలో)

బ్రిటిష్ ప్రధానికి మాస్కోలో స్వాగతం

మాస్కో, ఫిబ్రవరి 21

సోవియట్ ప్రభుత్వం అందజేసిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని నేడిక్కడికి వచ్చిన బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, విదేశాంగ మంత్రిసెల్విన్ లాయిడ్‌లకు సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ ఘనస్వాగతం మిచ్చారు.

మాక్మిలన్ సోవియటులో పదిరోజుల పాటు పర్యటిస్తారు. బ్రిటిష్ నాయకులకు కృశ్చేవ్ యిచ్చిన ఘనస్వాగతాన్ని వేలాది మాస్కో పౌరులు, కార్మికులు తిలకించారు.

మాక్మిలన్ రాక సందర్భంలో వందన సూచకంగా సోవియటు సైన్యం బ్రిటిష్ జాతీయ గీతాన్ని ఆలాపించింది.

బ్రిటిష్ ప్రధానికి కృశ్చేవ్ స్వాగతమిస్తూ, "మీ రాకవల్ల ఉభయ దేశాల మధ్య స్నేహం, పరస్పర అవగాహన మరింత పెంపొందగలవని ఆశిస్తున్నాను" అన్నారు.

ఉభయ దేశాల మధ్య సంబంధాలు ఎక్కువశాతాలని సోవియట్ యూనియన్ సదా కోరుకుంటోందని, ఈ సందర్భంలో ఉభయత్రా ఉపయోగకరమైన అభిప్రాయాల్ని వెలిబుచ్చుకోవడం సాధ్యమేనని కృశ్చేవ్ అన్నారు.

కృశ్చేవ్ ఆహ్వానానికి మాక్మిలన్ సమాధానమిస్తూ, కృశ్చేవ్‌తో తాను జరిపే సంభాషణల్లో కనీసం ఒకరి అభిప్రాయాల్ని ఒకరు తెల్సుకోవడంలో చక్కటి అవగాహనకు రాగలమనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

మాక్మిలన్ రాకను పురస్కరించుకుని మాస్కో విమానాశ్రయంలోని భవనాలన్నింటిని యూనియన్ జాక్‌లతోనూ, ఎర్ర జెండాలతోనూ అలంకరించారు.

మాక్మిలన్ రాకనుగూర్చి మాస్కో రేడియో వివరమైన వార్తలను ప్రసారం చేసింది. నేడు సోవియటు పత్రికలన్నీ మాక్మిలన్ ఫొటోతోనూ ఆయనరాకను గూర్చి పలాకా శీర్షికలతో ప్రముఖంగా ప్రచురించాయి.

'ప్రావ్దా' వ్యాఖ్య

ఈ సందర్భంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించింది. బ్రిటన్ సోవియట్ దేశాలమధ్య సత్సంబంధాలు ఏర్పడకుండా కొంతమంది బ్రిటిష్ రాజకీయవాదులు విఘాతంకలిగిస్తూవచ్చారు. మీకు రష్యాపై దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారు. కాని శాంతియుత సహజీవనసిద్ధాంతానికే వైదేయి అవుతోంది.

"బ్రిటన్‌లో ఇదివరకెన్నడికంటె కూడ నేడు ఇంగితజ్ఞానమేజయిస్తోంది" అని ప్రావ్దా వ్రాసింది.

అంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి ఆశాభావం

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

పారిశ్రామికాభివృద్ధి విషయంలో దక్షిణాది రాష్ట్రాలు చాలా వెనుకబడివున్నవనీ, ఈ పరిస్థితిని మార్చు చేయటానికి ఈ రాష్ట్రాలలో పరిశ్రమలను స్థాపించాలనీ, అందుకు ప్రభుత్వంతో వాణిజ్యవేత్తలు సహకరించాలనీ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు

"నేను సోషలిస్టుని సోషలిస్టుసమాజంలోనే నాకు విశ్వాసంవుంది. అయితే పబ్లిక్ రంగంతోపాటు ప్రయివేట్ రంగానికికూడా దేశంలో పూర్తి అవకాశం వుందని నమ్ముతున్నాను. ఈ రెండు రంగాల కార్యకలాపాలను సమన్వయించకలసిన అవసరంవుంది"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీని నిర్మాణం ఈ సంవత్సరాంతానికి ఒక నిర్దిష్ట రూపం తీసుకోవచ్చునని కూడా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఆశాభావం వ్యక్తంచేశారు.

ఈ విషయంలో వ్యాపారస్తులు ప్రభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వంచేత గుర్తింపచేస్తే, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం త్వరగా సాగిపోతుందని ఆయన అన్నారు.

ఉత్పత్తివ్యయం పరిశీలన సంఘాలు

కేంద్రమంత్రి శ్రీ మనూభాయ్ షా వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 21

భారత దేశంలోని కొన్ని ప్రధాన పరిశ్రమలలో ఉత్పత్తివ్యయం గురించి పరిశీలన జరిపేందుకు మూడు నాలుగు విచారణ సంఘాలను నియమించాలని కేంద్ర ప్రభుత్వం తలపోస్తున్నట్లు కేంద్ర పరిశ్రమల సహాయ మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడిక్కడ వెల్లడించారు.

భారతదేశంలో ఉత్పత్తివ్యయం బాగా పెరిగిపోతున్నదని ఆయన అన్నారు.

పనిదినిలుపుదల దినోత్సవం :

'ప్రభుత్వ బెదరింపులకు భయపడకండి'

సంయుక్త కార్యాచరణ సమితి విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

ఆంధ్ర ప్రభుత్వం చేస్తున్న బెదరింపులను లక్ష్యపెట్టవద్దనీ, ఫిబ్రవరి 27 వ తేదీన 'పని నిలుపుదల' దినోత్సవంలో అంతా పాల్గొనాలనీ ఎన్. జి. వో. లు, ఉపాధ్యాయులు, నాల్గవతరగతి ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి నేడు విజ్ఞప్తి చేసింది.

సంయుక్త కార్యాచరణ సమితి జాయింట్ చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. ఫిబ్రవరి 27వ తేదీన ప్రభుత్వోద్యోగులు తలపెట్టిన 'పని నిలుపుదల దినోత్సవం' సందర్భంలో ఎవరికీ ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదనీ, ఆరోజున పనిమానివేసిన వారందరి విషయంలోను సర్వీసు బ్రేక్ అయినట్లుగానే పరిగణించాలనీ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు వినవస్తున్నది.

మనం తలపెట్టిన "పని నిలుపుదల దినోత్సవం" రాజ్యాంగ విహితమైన పద్ధతిలోనే జరుగుతుంది. ఈ ఉద్యమాన్ని విధ్వంసకరంగా మారి, క్రమశిక్షణా రాహిత్యంగాగాని పరిగణించటానికి వీలుకాదు అవకాశం లేనేలేదు. మన కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేందుకు మనం ఈ పద్ధతిని అవలంబిస్తున్నాం.

ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు మాకు ప్రభుత్వోద్యోగులు బెదిరిపోరాదని విజ్ఞప్తి చేస్తున్నాం. లేనిపోని భయాందోళనలకు గురికావలసిన పని లేదు. మనం దృఢ సంకల్పంతో ఐకమత్యంతో పని నిలుపుదల దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండోనేషియా ప్రభుత్వ వ్యవస్థలో రానున్న మార్పులు

జకార్తా, ఫిబ్రవరి 21

ప్రస్తుత ప్రధాని డాక్టర్ జువండా నాయకత్వాన వున్న ఇండోనేషియా మంత్రివర్గం ఈ సంవత్సరం లో పలు రద్దుచేయబడి, దాని స్థానే సోకర్నో రూపొందించిన "ఉపదిష్ట ప్రజాస్వామ్య" పథకం ఆధారంగా నూతన ప్రభుత్వం ఏర్పడుతుందని, నేడొక అధికార ప్రకటన వెలువడింది.

నూతన మంత్రివర్గం ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో రూపొందించిన "ఉపదిష్ట ప్రజాస్వామ్య" (గైడెడ్ డెమాక్రసీ) పథకం ఆధారంగా ఏర్పడుతుంది. ఆగస్టు 17 - ఇండోనేషియా స్వాతంత్ర్య దినోత్సవం నాటికి నూతన రాజ్యాంగం అమలులోకి రావాలని తమ వాంఛిస్తున్నానని సోకర్నో నిన్న నొక సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

నెహ్రూతో చైనా ఉప విదేశాంగమంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

కొద్దిరోజులపాటు భారతదేశం సందర్శించవచ్చిన నవచైనా రిపబ్లిక్ ఉప విదేశాంగ మంత్రి హాన్ హూ నేటి సాయంత్రం ప్రధాని నెహ్రూను కల్సుకుని అరగంటసేపు సంభాషించారు. హాన్ హూ రాజధానిలో చెంకు రోజులుండి ఆతర్వాత భారతదేశం, బొంబాయిలకు సందర్శిస్తారు. ఫిబ్రవరి 28న తిరిగి చైనా వెళ్తాడు.

నాల్గు సీటర్ల విమానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

నాలుగు మాసాల్లో తయారుచేసిన నాలుగు సీటర్ల విమానాన్ని కేంద్రం నేడు నాగపూర్‌లో విజయవంతంగా ఎగురవేశారు.

బెంగుళూరులోని హిందుస్థాన్ విమాన ఫ్యాక్టరీకి చెందిన భారత దేశంలో తయారుచేసిన మొట్టమొదటి విమానం యిదే. ఈ విమానంలో నలుగురు కూర్చోవచ్చు. దీన్ని తయారు చేసినవారు చీఫ్ డిజైనర్ హర్జందర్ సింగ్. వీరే విమానాన్ని పరీక్షార్థం ఎగురవేశారు.

'కాలగతిని గుర్తించండి'

ధనికులకు ఆంధ్ర గవర్నరు సలహా

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

దక్షిణ భారతదేశంలో సత్వరమైన ఆర్థిక దర్యాప్తు జరిపించటం అవసరమని ఆంధ్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడిక్కడ జ్యూబిలీహాలులో దక్షిణ భారత వాణిజ్యమండలి సమితి తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

సత్వరమైన విషయసేకరణ జరగనిదే, అందుబాటులోవున్న సమస్తలన్నింటినీ సద్వినియోగం చేసుకోటం సాధ్యం కాదని గవర్నరు అన్నారు.

అంతకుముందు ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ఎమ్.జి. లక్ష్మీనరసు సభికులకు స్వాగతమిస్తూ రెండో ప్రణాళికను తీవ్రంగా విమర్శించారు. ఈ విమర్శను ప్రస్తావించి, గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఇలా అన్నారు

ప్రజాప్రతినిధుల ఆమోదం పడసిన ప్రణాళిక విషయంలో ఇలాంటి వ్యతిరేక వైఖరి అవలంబించటం సరికాదు. దేశంలో కొంతమంది కోట్లతో పులకరిస్తుండటం, అధిక సంఖ్యాకులు ఆకలితోనూ దారిద్ర్యంతోనూ అలమటిస్తుండటం ఇకపై కొనసాగటానికి వీల్లేదు.

ఈనాడు మనం యుగసంధిలో వున్నాం. అధికారం ధనికులచేతుల్లో నుంచి గ్రామీణ ప్రాంతాలలో ఆకాశాన్ని యింటి కప్పుగా చేసుకొని జీవిస్తున్న కోటానుకోట్ల పేద ప్రజల చేతుల్లోకి మారింది. ఈ వాస్తవాన్ని అంతా గుర్తించాలి. అందుకు అనుగుణంగా వ్యవహరించాలి. కాలగతిని గమనించాలి. పేదల పరిస్థితులు బాగుపర్చటమే అన్నిటికన్నా ముందు నిర్వర్తించవలసిన కర్తవ్యమని శ్రీ భీమసేన్ సచార్ అన్నారు.

అంతకుముందు శ్రీ లక్ష్మీనరసు సభికులకు స్వాగతమిస్తూ, ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వము జాతీయం చేయటాన్ని విమర్శించారు.

దక్షిణ భారతదేశపు అభివృద్ధి విషయంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

మూడో ప్రణాళికను పరిమితమైన పద్ధతిలో రూపొందించాలని శ్రీ లక్ష్మీనరసు సలహా యిచ్చారు.

నేరారోపణలు నిరాధారాలు

ఆంధ్ర బియ్యం కొనుగోలుపై శ్రీ సంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం, ఫిబ్రవరి 21

ఆంధ్రలో బియ్యం కొనుగోలు విషయంలో కేరళ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన నేరారోపణలపై విచారణ జరిపిన న్యాయమూర్తి శ్రీ వి. టి. రామన్ నాయర్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను త్వరలో శాసనసభకు నివేదిస్తానని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు.

ఈ నివేదికను గురించి కేరళ పత్రికలో ప్రకటించిన నిరాధారమైన వార్తలను ఖండిస్తూ శ్రీ నంబూద్రిపాద్ జారీచేసిన పత్రికా ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

ఈ నివేదిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుందంటూ పత్రికలలో పడిన వార్తలు సరికావు. కమ్యూనిస్టుపార్టీ ప్రయోజనంకోసం ప్రభుత్వ సామ్యను ఈ కొనుగోలు సందర్భంలో దుర్వినియోగం చేశారంటూ ప్రతిపక్షులు చేసిన నిందారోపణలు పూర్తిగా నిరాధారాలని ఈ విచారణలో రుజువైందని కూడా శ్రీ నంబూద్రిపాద్ అన్నాడు.

పత్రికలు వహించవలసిన పాత్ర

కేంద్ర హోమ్‌మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

దేశంలోని ప్రజలశక్తియుక్తులన్నింటినీ జాతీయాభ్యున్నతికి మళ్ళించేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించటంలో పత్రికలు తోడ్పడాలని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ పంత్ నేడిక్కడ ప్రెస్ క్లబ్‌ను ప్రారంభిస్తూ అన్నారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం భారతదేశానికి సిద్ధాంతాలు. ఆర్థిక, రాజకీయ రంగాలలో అహింస విధానమే మనపంథా అని ఆయన అన్నారు.

పాత్రికేయులు ఈ ప్రధానలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో జరుగుతున్న విమాన ప్రమాదాలు విదేశాలలో జరుగుతున్న ప్రమాదాలంటే ఎక్కువగా లేవని రక్షణమంత్రి కృష్ణమీనన్ ఒక సభలో అన్నాడు.

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎన్నికలు

కమ్యూనిస్టు, డెమోక్రటిక్ పార్టీల విజయం

ఖమ్మంపట్టు, ఫిబ్రవరి 21

ఖమ్మంజిల్లా కేంద్రసహకార బ్యాంకు మహాసభలో ఎన్నికైన డైరెక్టర్లు ఈరోజు సమావేశమై బ్యాంకు అధ్యక్షులుగా శ్రీ ఎ. పురుషోత్తంరావు (బి. ఎ. ఎల్. ఎల్. బి), ఉపాధ్యక్షులుగా శ్రీ పాదిల వేలాద్రిగార్లను ఎన్నుకున్నారు.

ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టు, పార్టీ, డెమోక్రటిక్ పార్టీ సంయుక్తంగాపోటీచేసి గెలుపొందాయి.

ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు అసాధారణ మహాసభ నిన్నటి రోజున బ్యాంకు కార్యాలయంలో బ్యాంకు అధ్యక్షులు, జిల్లా కల్టర్ శ్రీ టి. సి. కేశవ్ అధ్యక్షతన జరిగింది. సహకారశాఖ జాయింటు రిజిస్ట్రారు శ్రీ చంద్రశేఖర్ మహాసభలో పాల్గొన్నారు.

బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ రాయల వీరయ్యగారు కార్యనిర్వాహకవర్గ అనుమతితో ప్రవేశపెట్టిన 1957-58 వార్షిక నివేదికను మహాసభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. బ్యాంకు భవన నిధి నుంచి గదులు కట్టించడానికి అవసరమైన డబ్బు తీసుకోవాలని తీర్మానించారు. ప్రస్తుత బ్యాంకు అప్పు పరిమితి పేరుభవనం, క్షేమనిధి కలిపిన మొత్తానికి 10 రెట్లు వున్నది. దాన్ని 15 రెట్లు పెంచాలని మహాసభవారు తీర్మానించారు.

రాబోయే కాలానికి డైరెక్టర్బోర్డును మహాసభ ఎన్నుకున్నది. దానిలో యీక్రింది వారున్నారు

శ్రీయుతులు ఎ. పురుషోత్తంరావు (బి. ఏ. ఎల్.బి) రావిళ్ళ శంకరయ్య, కొండపోలు వెంకయ్య, రావిళ్ళ సత్యనారాయణ, ఏటూరు లక్ష్మీనారాయణ, పాదిల వేలాద్రి, గండూరి వెంకటరామారావు, విప్పగ్ల మంగపతిరావు, బోళ్ళ లక్ష్మయ్య, కుర్రా చలపయ్య, కె. రంగయ్య, కోనా పట్టాభిగార్లు.

మహాసభ ముగింపు సందర్భంలో జాయింటు రిజిస్ట్రారుగారు సహకారోద్యమ ప్రాముఖ్యతను వివరించి జిల్లాలో దాన్ని విస్తృతి పరిచేందుకు పూనుకోవాలని సభికులను ఉద్బోధించారు.

న్యూఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ కుటుంబ నియంత్రణ సమావేశం ముగిసింది.

విశాలాంధ్ర
సోమవారం 23-2-1959

బడ్జెట్ ప్రసంగం

ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వృద్ధిని సాధించదలచినపుడు బడ్జెట్ ప్రసంగాలకు చాలా ప్రాముఖ్యం వున్నది. ప్రభుత్వాలు అనుసరించే విధానాలు, కర్తవ్యాలు ఆ సందర్భంలోనే చర్చకు రావాలి. వాటి వ్యవధానం ఆదాయ వ్యయాల రూపంలో ప్రతిబింబించాలి.

కాని మన ఆర్థికమంత్రి చేసిన బడ్జెట్ ప్రసంగం ఆ విధమైన లోతుపాతులను తెలిపేదిగా లేదు. జాదాపు అంకెల పట్టికగానే వుండిపోయింది. ఆ పట్టికను పేరుగా యిచ్చివుంటే బాగుండేది. వివిధ రంగాలలో ఆంధ్రదేశపు అవసరాలేమిటి? ఆ అవసరాలను తీర్చుకోవడానికి గల అవకాశాలేమిటి? ఆ అవకాశాలను సద్వినియోగం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన విధానాలు, ఫలితాలు ఏమిటి? ప్రజల ముందున్న కర్తవ్యాలేమిటి? వీటిని తెలియచేసేదిగా బడ్జెట్ ప్రసంగం వుంటేనే ఉపయోగం. ఆర్థికమంత్రి ప్రసంగం అందుకుఅనుగుణంగా లేకపోయినందునే రక్తమాంసాలులేని నిర్జీవరూపంలో వెలువడ్డది.

పోతే బడ్జెట్ ప్రతిపాదనలలో రాబడిపద్దుక్రింద కనిపించే లోటు రు 37 లక్షలే అయినా రానున్న సంవత్సరం మొత్తం లోటు మూడు స్థర కోట్లుగా వుంటుందనేది స్పష్టమే. ఇదిగాక సాలీనా ఆంధ్రదేశపు అప్పు పెరుగుతోంది. గత రెండేళ్ళుగా రు 18 కోట్ల చొప్పున పెరిగింది. రానున్న సంవత్సరం మరొక రు 18 కోట్ల మేరకు పెరుగుతుంది. మొత్తం అప్పు రు 187 కోట్లకు పెరగగా ఏటేటా దానిపై వడ్డీ కట్టుకోవడానికే శీతం రేటున 7 కోట్ల వరకు వుంటుంది. ఏ సంవత్సరాని కా సంవత్సరం తీర్చుకోవలసిన వాయిదాలు వున్నాయి.

పారిశ్రామిక, వ్యావసాయిక రంగాల్లో తగినంతగా అభివృద్ధిని సాధించి, వనరులను పెంపొందించుకుంటే అప్పు ఎక్కువవుతున్నందుకు బాధపడవలసిన పనిలేదు కాని అభివృద్ధి పథకాలు అమలులోకి వచ్చే సందర్భంలో జరుగుతున్న దుబారా, దోపిడీ, లంచగొండితనం, మసిపూసి మారేడుకాయ చేసే పనులు చూస్తే అభివృద్ధికంటె అప్పుభారం పెరుగుతున్నందుకు ఆందోళన చెందక తప్పదు.

బడ్జెట్ అంచనాలకు చేసే ఖర్చులకు గూడా అనేక సందర్భాలలో పొంతన వుండటం లేదు. కొన్ని పద్దుల్లో క్రమపద్ధతులను తప్పికూడా ప్రభుత్వం ఖర్చులు పెడుతోందని ఆడిట్ కమిటీలు, అక్కౌంట్సు కమిటీలు విమర్శించాయి. పోగా సంక్షేమ కార్యకలాపాల్లో కేటాయించిన మొత్తాలుకూడా ఖర్చుపెట్టబడటంలేదు. రెండవ ప్రణాళిక అయిదేళ్ళలోను విద్యాభివృద్ధికి ఖర్చుపెట్టాలనుకున్న మొత్తంలో నాల్గవ వంతే మొదటి మూడు సంవత్సరాల్లో ఖర్చయింది. వైద్య సదుపాయంకోసం కేటాయించిన డబ్బులో మూడు సంవత్సరాలకు ఖర్చయింది మూడవవంతు మాత్రమే. పెనకబడిన తరగతుల వారికీ, హరిజనాభ్యుదయానికీ అనుకున్నదాంట్లో దాదాపు మూడవ వంతే ఖర్చుపెట్టడం జరిగింది.

కొత్త పన్నుల ప్రతిపాదనలు పేదనేదికూడా వాస్తవంగాదు. దేశంలోకల్లా ప్రణాళికాసంఘం ఆశించిన దానికంటే ప్రజలపై అదనపు పన్నులబారాన్ని మోపిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. సమవ్యయం పేరిట తెలంగాణాలో వున్న అదనపు పన్నులను ఆంధ్ర ప్రాంతానికీ ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువగా వున్నవాటిని తెలంగాణా ప్రాంతానికీ నర్తింపచేసి "రెండావుల దూడ" చందంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకున్నదిపైగా ఇప్పుడు మైలుకు, 4 నయాపైసలుగావున్న బస్సు ప్రయాణీకుల ఛార్జీని 5 నయాపైసలకు పెంచడానికి, లారీ రవాణామీద ఎక్కువ రాబట్టడానికి ప్రయత్నాలు పూర్తిచేస్తూనేవున్నది. అనంతరామన్ కమిటీ ఏ సూచనలు భూమి శిస్తు విషయంలో చేయనున్నదో తెలియదు. భూమిశిస్తు, సెస్సు వగైరాలు యిప్పటికే గ్రామ గ్రామాన ఇదినరకటికంటే ఒకటిన్నర — రెండు రెట్లు పెరిగాయి మూడున్నరకోట్ల లోటు భర్తీకి ప్రజలపై మరొకభారాన్ని పెట్ట ప్రయత్నించినా ప్రజలు ప్రతిఘటించక మానరు.

ఆంధ్రదేశం పారిశ్రామికంగా చాలా వెనుకబడివున్నది. అయినా నేటికీ పారిశ్రామికాభివృద్ధికి మన ప్రభుత్వం బహుస్వల్ప మొత్తాన్నే కేటాయించుతోంది. ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి పాతిక కోట్లు అవసరంకాగా పాతికలక్షలనే ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించింది. ఇంకా ఎక్కువమొత్తాన్నయినా ఖర్చుచేసి ఎంత త్వరగా ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకుంటుందో చూడవలసియున్నది.

ప్రాజెక్టులకు విద్యుచ్ఛక్తికి కేటాయింపులవరకూ బాగాజరిగినా, కొన్ని వాగ్దానాలు ఏటేటా "వచ్చే సంవత్సరం" అని గోడమీద వ్రాసుకున్నట్లే తయారవుతున్నాయి. తుంగభద్ర ఎగువ కాలవకు కేటాయించిన మొత్తం ఆ నిర్మాణానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం పూనుకుంటు న్నదనే విశ్వాసం కలిగించడం లేదు. వంశధార ప్రాజెక్టు స్థలనిర్ణయం విషయంలో అనంతంగా చర్చ సాగుతూనేవున్నది. పోచంపాడు ప్రాజెక్టుకు పరిశీలన దశ దాటటంలేదు. నాగార్జునసాగర్ రెండు దశల నిర్మాణాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించడంలేదు. అంగీకరించిన మేరకుగూడా కేటాయింపులలో పిచీలు నస్తూనేవున్నాయి. గోదావరి ఆనకట్ట తలుపులను పెంచే పథకం ఎంతవరకు నిర్మాణరూపం తీసుకుంటుందో గమనించాలి.

ఏ నిర్మాణానికి ఎంతవరకు పూనుకున్నా సాంఘికన్యాయం జరగనిదే అవన్నీ జటుప్రదంగావటం కష్టం. భూసంస్కరణలకై ప్రభుత్వం సరైనచర్యలు తీసుకోకపోవడంవలన గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం, నేత, గీత మొదలైన అనేక వృత్తులపై ఆధారపడిన కష్టజీవుల్లో అసంతృప్తి పెరుగుతోంది. వీరిలో సమస్యపై ప్రభుత్వాలు ఖర్చుయింది మూడవవంతు మాత్రమే. పెనకబడిన తరగతుల వారికీ, హరిజనాభ్యుదయానికీ అనుకున్నదాంట్లో దాదాపు మూడవ వంతే ఖర్చుపెట్టడం జరిగింది.

కొత్త పన్నుల ప్రతిపాదనలు పేదనేదికూడా వాస్తవంగాదు. దేశంలోకల్లా ప్రణాళికాసంఘం ఆశించిన దానికంటే ప్రజలపై అదనపు పన్నులబారాన్ని మోపిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. సమవ్యయం పేరిట తెలంగాణాలో వున్న అదనపు పన్నులను ఆంధ్ర ప్రాంతానికీ ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువగా వున్నవాటిని తెలంగాణా ప్రాంతానికీ నర్తింపచేసి "రెండావుల దూడ" చందంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకున్నదిపైగా ఇప్పుడు మైలుకు, 4 నయాపైసలుగావున్న బస్సు ప్రయాణీకుల ఛార్జీని 5 నయాపైసలకు పెంచడానికి, లారీ రవాణామీద ఎక్కువ రాబట్టడానికి ప్రయత్నాలు పూర్తిచేస్తూనేవున్నది. అనంతరామన్ కమిటీ ఏ సూచనలు భూమి శిస్తు విషయంలో చేయనున్నదో తెలియదు. భూమిశిస్తు, సెస్సు వగైరాలు యిప్పటికే గ్రామ గ్రామాన ఇదినరకటికంటే ఒకటిన్నర — రెండు రెట్లు పెరిగాయి మూడున్నరకోట్ల లోటు భర్తీకి ప్రజలపై మరొకభారాన్ని పెట్ట ప్రయత్నించినా ప్రజలు ప్రతిఘటించక మానరు.

ఆంధ్రదేశం పారిశ్రామికంగా చాలా వెనుకబడివున్నది. అయినా నేటికీ పారిశ్రామికాభివృద్ధికి మన ప్రభుత్వం బహుస్వల్ప మొత్తాన్నే కేటాయించుతోంది. ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి పాతిక కోట్లు అవసరంకాగా పాతికలక్షలనే ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించింది. ఇంకా ఎక్కువమొత్తాన్నయినా ఖర్చుచేసి ఎంత త్వరగా ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకుంటుందో చూడవలసియున్నది.

ప్రాజెక్టులకు విద్యుచ్ఛక్తికి కేటాయింపులవరకూ బాగాజరిగినా, కొన్ని వాగ్దానాలు ఏటేటా "వచ్చే సంవత్సరం" అని గోడమీద వ్రాసుకున్నట్లే తయారవుతున్నాయి. తుంగభద్ర ఎగువ కాలవకు కేటాయించిన మొత్తం ఆ నిర్మాణానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం పూనుకుంటు న్నదనే విశ్వాసం కలిగించడం లేదు. వంశధార ప్రాజెక్టు స్థలనిర్ణయం విషయంలో అనంతంగా చర్చ సాగుతూనేవున్నది. పోచంపాడు ప్రాజెక్టుకు పరిశీలన దశ దాటటంలేదు. నాగార్జునసాగర్ రెండు దశల నిర్మాణాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించడంలేదు. అంగీకరించిన మేరకుగూడా కేటాయింపులలో పిచీలు నస్తూనేవున్నాయి. గోదావరి ఆనకట్ట తలుపులను పెంచే పథకం ఎంతవరకు నిర్మాణరూపం తీసుకుంటుందో గమనించాలి.

ఏ నిర్మాణానికి ఎంతవరకు పూనుకున్నా సాంఘికన్యాయం జరగనిదే అవన్నీ జటుప్రదంగావటం కష్టం. భూసంస్కరణలకై ప్రభుత్వం సరైనచర్యలు తీసుకోకపోవడంవలన గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం, నేత, గీత మొదలైన అనేక వృత్తులపై ఆధారపడిన కష్టజీవుల్లో అసంతృప్తి పెరుగుతోంది. వీరిలో సమస్యపై ప్రభుత్వాలు

వరంగల్లు జిల్లా :

పేదప్రజలకు ఎంత భూమి పంచి ఇస్తారు?

కాంగ్రెసు భూసంస్కరణలకు ఇది గీటురాయి అని వరంగల్లు జిల్లా రైతు నాయకుని ప్రసంగం

హనుమకొండ, ఫిబ్రవరి 18

పేద ప్రజలకు భూమి ఎంత దొరకుతుందనేదే భూసంస్కరణలకు గీటురాయి అనీ అటువంటి సక్రమ సంస్కరణలు ప్రజలు పోరాడనిదే అమలుజరగవని వరంగల్ తాలూకా గార్లకుంట సభలో జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ పెండ్యాల రాఘవరావుగారు అన్నారు.

వరంగల్ తాలూకా గార్లకుంటలో 15 వ తేదీన ఈ సభ జరిగింది. బహిరంగసభకు ముందు రెండువందల మందితో ఊరేగింపు జరిగింది. తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ ఎస్. వెంకట్రామయ్యగారు ఎర్రజండా ప్రతిష్ఠించారు.

బహిరంగసభకు శ్రీ రామస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పెండ్యాల రాఘవరావుగారు మాట్లాడుతూ భూసంస్కరణలను ప్రతిఘటించేదనే సక్రమ భూసంస్కరణలను సాధించుకోలేమని అన్నారు. పేదప్రజలకు భూమి ఎంత లభించుతుందనేదే భూసంస్కరణలకు నిజమైన గీటురాయి అన్నారు. ఆవాసకుచ్చటూ పీఠం ధరించిన దొరలంతా ఇప్పుడు ఖద్దరు టోపీలు పెట్టి ప్రజలకు ఏవిధంగా మోసం చేస్తున్నదీ వివరించారు.

తరువాత వరంగల్ తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. మోహన్‌రావుగారు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై పన్నుల భారం ఏవిధంగా పెరిగిపోయిందో వివరించారు. కేరళలో రెండు సంవత్సరాల కమ్యూనిస్టు పాలనను, ఆంధ్రలో 12 సంవత్సరాల కాంగ్రెస్ పాలనను పోల్చిచూపారు. అక్కడ జరిగిన ప్రజాహిత కార్యకలాపాలను వివరించారు.

అల్లూరి సీతారామరాజు బుర్రకథ, పిట్టలదొర విచిత్రవేషాలతో సభ ముగిసింది.

గుంటూరుజిల్లా :

గుంటూరు తాలూకాలో ప్రచారయాత్ర

చింతపల్లిపాడు, ఫిబ్రవరి 18

గుంటూరుతాలూకా చింతపల్లిపాడు కేంద్రం నుంచి ఈనెల 17 వ తేదీన 40 మంది పైకెళ్ళి పై యాత్ర సాగించి సాయంత్రానికి 12 గ్రామాలు పర్యటన పూర్తిచేశారు. ఈ దళానికి తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పంగులూరి కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సి. హెచ్. వీరయ్య, సమితి సభ్యులు యడ్లపల్లి వీరయ్య, లావు సాంబశివరావుగారలు నాయకత్వం వహించారు.

ఒకవైపున మిరపకాయల కోతలు, పుగాకు పిలకలు, జొన్నకోతలు, పత్తి నియా పొగాకు పనులుముక్కుందాయంగా వున్నాయి. అయినా రాష్ట్ర సమితి యిచ్చిన పిలుపునందుకొని ప్రచారం సాగించటానికి ఈ కేంద్రం నుంచి కార్యకర్తలు బయలుదేరారు.

ఈ ప్రాంతంలో నీటి పారుదల సౌకర్యం కల్గించటానికి, నీడుభూముల్ని సాగుచేయడానికి పెదనందిపాడు ఛానల్ త్రవ్వకం వెంటనే ప్రారంభించాలని ఈ భూసంస్కరణల యాత్ర సందర్భంలో విరివిగా ప్రచారం సాగించారు.

కైతాంగంపై విధించిన అదనపు పన్నులు, వాణిజ్యపంటలపై పన్నులు, రద్దుచేయాలని ప్రచారం చేశారు.

నెల్లూరు తాలూకాలో పాదయాత్ర

నెల్లూరు, ఫిబ్రవరి 20

నెల్లూరుతాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన భూసంస్కరణల ప్రచార యాత్రాదళం ఫిబ్రవరి 14 వ తేదీ పల్లిపాడులో ప్రచారం ప్రారంభించింది. ఈ దళానికి తాలూకా కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పి. వేదాచలం నాయకత్వం వహించారు.

వీరు 20 గ్రామాలలో ఆరు బహిరంగసభలు, 50 గ్రూపు మీటింగులు జరిపారు. ఈ సభలకు సుమారు 12 వేలమంది ప్రజలు వచ్చారు. 25 గ్రామాలలో నినాదాలతో ప్రచారం చేశారు

శ్రీ పి. వేదాచలం, శ్రీ వావిలి రమణయ్య, నూతికోటయ్య గార్లు సభలలో ఉపన్యసించారు.

ఇందుకూరుపేటలో శ్రీ పొజుల వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ పి. వేదాచలం స్థానికపంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ కిరసెం పురుషోత్తమరావు, శ్రీ ఎర్రంరెడ్డి రంగయ్యగార్లు ఉపన్యసించారు.

గ్రామగ్రామాన ప్రజలు యాత్రాదళాన్ని ఆహ్వానించి, అన్నివసతులు కల్పించారు. దళప్రచారంలోకూడ పాల్గొన్నారు.

బహిరంగసభలలో శ్రీ రమణయ్య దళంవారు పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పారు.

వేల్పూరులో మశూచికం వల్ల 13 గురు మరణం

తణుకు, ఫిబ్రవరి 20

తణుకు తాలూకా వేల్పూరులో మశూచికంవ్యాధి ప్రబలింది. 68 గురికి వ్యాధి సోకగా 13 మందిచనిపోయారు

ఆరోగ్యశాఖవారు సుమారు 2300 మందికి టీకాలు వేశారు. వ్యాధి తగ్గుముఖం పట్టింది.

విశాఖజిల్లా

భూసంస్కరణల ప్రచారానికి అన్ని పార్టీలవారి సహకారం

విజయనగరరీ తాలూకాలో ప్రచార దళంపట్ల అదరాభిమానాలు

(విశాలాంధ్ర విలేఖరి)

విజయనగరం, ఫిబ్రవరి 18

విజయనగరం తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మొకర అప్పారావు, నాకా గురుమూర్తి, కళ్ల సూర్యనారాయణగార్ల నాయకత్వాన శ్రీ కిల్లేపల్లి నారాయణ, చల్ల సీతయ్య, ఏలూరు సీతయ్య, కాళలపూడి నారాయణ మున్న గురువారిలో కూడిన భూసంస్కరణ ప్రచారదళం రెండు రోజులలో 11 గ్రామాలలో పర్యటించి, ప్రణాళికా సంఘం సూచనల మేరకు వెంటనే భూసంస్కరణలు అమలు జరపాలన్న వినతి పత్రాలపై 600 సంతకాలు సేకరించారు. 11 సభలు జరిపారు. వినతి పత్రాలపై సంతకాలు చేసినవారిలో 13 గురు పంచాయితీ బోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు కలరు. గ్రామ ముసలులు గ్రామ వారికలు, వెలివాడమండలి కాంగ్రెసు అధ్యక్షులు కూడా సంతకాలు చేసిన వారిలో వున్నారు.

ఫిబ్రవరి 16 వ తేదీన జొండపల్లి గ్రామంలో జరిగిన బహిరంగ సభకు గజపతినగరం నియోజకవర్గ సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వరహాల రాజుగారు అధ్యక్షతవహించారు. శ్రీ వరహాల రాజుగారు మాట్లాడుతూ పరిశీలన ప్రభుత్వ ఆదర్శ కృషిని పెచ్చుకొన్నారు

అన్ని గ్రామాల్లోను ప్రజలు ప్రచార దళ సభ్యులకు మనః పూర్వకమైన స్వాగతమూ, ఆతిథ్యమూ యిస్తున్నారు.

శ్రీకాకుళంజిల్లా :

బొబ్బిలి తాలూకాలో భూ సంస్కరణల ప్రచారం

పెరుమాళి, ఫిబ్రవరి 20

శ్రీకాకుళంజిల్లా బొబ్బిలితాలూకా పెరుమాళి గ్రామంలో భూసంస్కరణల వారోత్సవ సందర్భంలో ఫిబ్రవరి 15 వ బహిరంగసభ జరిగింది. సభకు 300 మంది హాజరైయ్యారు.

ఈ సభలో తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ రామలింగాచారిగారు ప్రసంగించారు.

15 వ తేదీ రాత్రి జరిగిన స్థానిక కమ్యూనిస్టు కమిటీ సమావేశంలోకూడా శ్రీ రామలింగాచారిగారు ప్రసంగించారు స్థానిక కమిటీ కార్యదర్శిగా శ్రీ ఉరిటి అప్పారావుగారిని ఎన్నుకొన్నారు.

భూసంస్కరణను వెంటనే అమలు జరపాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు మహజర్లపై సంతకాలు సేకరించాలనీ, ఈ సందర్భంలో పార్టీ నిధికు 100/- లు ప్రజలనుంచి వసూలు చేయాలనీ కార్యక్రమంవేసుకొన్నారు.

కృష్ణా జిల్లా :

ఎప్పటికైనా పేదలకు మీరే ముక్తి తేవాలి

కొతవరం గ్రామంలో ఎర్రజెండాకు నమస్కరిస్తూ ఒక వృద్ధుని లేఖాంక్ష

(విశాలాంధ్ర విలేఖరి)

గుడివాడ, ఫిబ్రవరి 21

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కొతవరం గ్రామంలో భూ సంస్కరణల ప్రచారదళం ప్రవేశించగానే, ఒక వృద్ధుడు ఎదురేగి ఎర్ర జెండాకు నమస్కరించి "ఎప్పటికైనా మీరే మాకు మోక్షం తేవాలి" అన్నారు. భూ సంస్కరణలు అమలు జరిగిలేదమ పరిస్థితులు బాగుపడతాయన్న ఆశ ఒకవైపున, "ఈ కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో అవి అమలు జరుగుతాయా?" అన్న అనుమానం ఒక వైపున ప్రజలు ఈ పర్యటన సందర్భంలో వెలిబుచ్చారు.

గుడ్లవల్లేరు, ముదినేపల్లి ఫిర్కాల భూ సంస్కరణల యాత్రాదళం 17 వ తేదీ వుదయం 7 గంటలకు కొండపాడు గ్రామంనుండి బయలుదేరింది. తాలూకా కమ్యూనిస్టు నాయకులు, శ్రీ అట్లూరి సీతారామయ్య, నొక్కేని సుబ్రహ్మణ్యంగార్లు నాయకత్వం వహించి నడపారు. దళంలో తుది వరకు 60 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రతిగ్రామంలోనూ వీరులన్ని భూసంస్కరణల నినాదాలతో మారుమ్రోగాయి. దళం గుడ్లవల్లేరు ముదినేపల్లి ఫిర్కాలలోని 88 గ్రామాలలో 55 మైళ్లు పాదయాత్రచేసి 50 వేల ప్రజల్లో తన సందేశాన్ని అందజేసింది కొండపాడు, మోటూరు, పెదపాలపర్రు, కల్వపూడి, రెడ్డిపూడి, పన్నాస, వెంకటరాఘవపురం, చిలకపాలపర్రు, ముదినేపల్లి, గురజ, కోడూరు, దింటకుర్రు, సిద్ధాంతం, వేల్పూరు, మల్లాయిపాలెం, చేటపల్లి, బొమ్ములూరు, నూతెర్లపాడు, చిరిచింతల, శేరికల్వపూడి, అంగలూరు, చంద్రాల, శింగలూరు, కూరాడ, విస్సన్నకోట, సుబ్బిచెరువు, సంఘర్షణపురం, పెనుమల్లి, శింగారం, పురిటిపాడు, కొడాలిపెద్ద, దగ్గుమిల్లి, కాతరం, పట్టపట్లపాలెం, పెసరమిల్లి, డోకిపర్రు, శేరెణుతురుమిల్లి, గుర్లవల్లేరు గ్రామాలలో సంచారం చేసింది. 30 గ్రామాలు మీటింగులను గ్రామాలలో పెట్టి భూసంస్కరణల ఆవశ్యకతను వివరించింది.

బహిరంగ సభలు

ఫిబ్రవరి 17వ కోడూరులో తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అట్లూరి సీతారామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. భూ సంస్కరణలు-కమ్యూనిస్టు దృక్పథంను గూర్చి విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు ఉపన్యసించారు ఫిబ్రవరి 18 న అంగలూరు పల్లెలో బహిరంగసభ జరిగింది. శ్రీ అట్లూరి సీతారామయ్యగారు ఉపన్యసించారు

ఫిబ్రవరి 19 న పసుపుపట్లపాలెంలో శ్రీ తాళ్లూరి మంగపతిరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ అట్లూరి సీతారామయ్య, కోటరత్నారావుగార్లు ఉపన్యసించారు.

ఫిబ్రవరి 20 న గుడ్లవల్లేరులో శ్రీ తుమ్మల సూర్యనారాయణగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు, శ్రీ అట్లూరి సీతారామయ్యగార్లు ఉపన్యసించారు.

ప్రజల భూదాహాన్ని కాదనలేక మాటల్లో అంగీకరించినా, చేతల్లో చేయలేక పోతున్న కాంగ్రెసు ప్రభుత్వంపై ప్రజలు వత్తిడి తేవాలనీ, సహకార వ్యవసాయ ప్రాముఖ్యతను గూర్చి, భూసంస్కరణలపై రంగా పైభరులను గూర్చి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు సుదీర్ఘంగా వివరించారు. అనంతరం "అంగలూరు" వుమామహేశ్వరి రావు దళంవారిచే "పుళోగనం" అనే నాటిక ప్రదర్శించబడింది. ఈ బహిరంగసభతో దళయాత్రముగించబడింది.

భూసంస్కరణ యాత్రాదళం ప్రచార సందర్భంలో ప్రజలు "భూ పంపకం జరుగుతుందా?" అనే అనుమానాలు వెల్లడించారు. పెనుమల్లి, కోడూరులోని కాలుదాట్లు కాలుదారి చిల్లువల్ల లాభం లేకపోగా చేదలు చెయబడ్డాయని నిస్పృహను ప్రకటించారు గురజ, డోకిపర్రు గ్రామాలలో ఏదలు "పజ్జలోనికి మత్యంలేదు పుంసీ సంస్కరణలపైనా సాధించగలం" అని ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించారు. మరికొందరు "భూములు పంచితే కాదన్నామా" పంచడం వున్నదా? లేదా? అనేదే, మాకు తేలటంలేదు అన్నారు. కాతరంలో ఒకవృద్ధుడు దళానికి ఎదురై ఎర్రజెండాకు దణ్ణంపెట్టి "ఎప్పుడైనా మాకు మోక్షం మీరే తేవాలి" అన్నాడు.

తమరకు గ్రామాలలో పండలాదిగా రీదప్రజలు పూలేగింపులో పాల్గొన్నారు. సర్వత్రా ప్రజలలో భూపంపకంఎడల ఆసక్తి "భూసంస్కరణలకు ఆచరణలో యీ ప్రభుత్వం తేలేదు" అనేని స్పృహ ప్రస్ఫుటమయ్యాయి.

పెడనలో బహిరంగసభ

పెడన, ఫిబ్రవరి 21

ఫిబ్రవరి 19 న బందరు తాలూకా పెడనలో భూసంస్కరణల వారోత్సవ సందర్భంలో వూరేగింపు జరిగింది. తదనంతరం రెండువేలమందికి పైగా హాజరయిన బహిరంగసభలో కాన్సి కమ్యూనిస్టు నాయకులు శ్రీ కడియాల గోపాలరావుగారు భూసంస్కరణల ఆవశ్యకతను గురించి వివరంగా దాదాపు రెండు గంటలు వుపన్యసించారు. కాంగ్రెసు ప్రభుత్వం తీసుకురాబోయే భూసంస్కరణ బిల్లు కల్ల పంపకానికి భూమి యేమీ మిగలదనీ, రు 3600 నికరాదాయము వచ్చే భూమికి మాత్రమే గరిష్ట పరిమితి నిర్ణయించాలనీ సభలో తీర్మానించారు. సభ అనంతరం భీమవరం తాలూకా నాదూరు గ్రామ బాలికలదళం వారిచే "దుర్గావతీదేవి" బుర్రకథ అద్భుతంగా చెప్పబడింది.

గ్రామాలలో కొత్త సంచలనం

కంకిపాడు, పోరంకి ఫిర్కాలలో పర్యటన విశేషాలు

కంకిపాడు, ఫిబ్రవరి 20

విజయవాడ తాలూకా కంకిపాడు, పోరంకి ఫిర్కాల దళము 15 వ తేదీ 1 గం॥ రామవరప్పాడులో బయలుదేరి 19 వ తేదీ సా॥ 5 గం. కు కంకిపాడు చేరుకుంది. ఈ దళంలో 40 మంది ప్రారంభంనుంచి చివరవరకు పాల్గొన్నారు.

మొత్తము 95 మైళ్ళ పాదయాత్ర చేసి 20,000 మంది ప్రజానీకానికి భూసంస్కరణల సందేశము వినిపించారు. ఈ దళములో తాలూకా పార్టీ కార్యవర్గసభ్యులు శ్రీయుతులు అన్నే చలపతిరావు, చిగురుపాటి బుచ్చిరామయ్య, కె. రంగారావుగార్లు జిల్లా పార్టీనాయకులు శ్రీ మైనేని లక్ష్మణస్వామిగారు పాల్గొన్నారు. మొత్తము 62 గ్రామకూడలి సభలు, 4 బహిరంగసభలు జరిపారు.

వీధి మీటింగులలోను, బహిరంగ సభలలోను భూసంస్కరణల జాతీయ ప్రయోజనాలను గురించి వివరించారు.

ఈ దళంలో ప్రారంభంనుండి తాపీ కార్మికుడు సందా సుబ్బారావుగారు పర్యటించి పనుచేసి కేంద్రప్రభుత్వం సాధించిన అనేక ప్రజోపయోగ కార్యక్రమాలను చక్కగా వివరించారు. అలాగే శ్రీ లోయి కనకబసవారావుగారు పిట్టలదొర వేషమువేసి కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యరైతులపై విధ్వంసకారీతంగా విధించిన పన్నులను గూర్చి కవులుదాగ్గ తొలిగింపుగూర్చి ప్రజర్నాలు యిచ్చినారు.

ఉప్పులూరు హరిజన కార్మికులు ముగ్గురు ప్రారంభంనుండి చివరివరకు దప్పులువాయిద్యంతో దళంముందుండి ప్రజలకు ఉత్సాహపరచారు.

దళ ప్రచారంవలన ప్రజలలో అపూర్వ సంచలనము కలిగిందని చెప్పుటకు నిదర్శనంగా ప్రతిగ్రామంనుంచి దళమునకు బ్యాండు వాయిద్యాలతో స్వాగతము చెప్పి గ్రామంపొలిమేరకు సాగనంపటం గ్రామంలో పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొనటం జరిగింది.

ప్రతిగ్రామంలోను దళసభ్యులకు ఆతిథ్యాన్నియిచ్చి ఆదరించారు నినాదాలు యిచ్చినప్పుడు, వీధిమీటింగులలో భూసంస్కరణలను గురించి వివరించినప్పుడు చాలామంది సామాన్య ప్రజలు ముఖ్యంగా స్త్రీలు "భూమిని ఈ ప్రభుత్వం పంచిపెడుతుందా నాయనా? మాకు బియ్యంధర తగ్గించినా బ్రతికిపోతాము" అని తమ నిరాశను వెల్లడించారు. కొంతమంది ఓట్లకు వచ్చినప్పుడు చెప్పేమాటలకు కారంలోకి వెళ్ళిన తర్వాత చేసే పనులకు పొంతన వుండదు గదండీ! అన్నారు.

ప్రజాఉద్యమాలులేనిదే ఈప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించదు అనేది తేలిపోయింది అని కొంతమంది వ్యాఖ్యానించారు.

ఈ దళానికి ప్రారంభమునుండి చివరవరకు తాలూకా రైతునాయకుడు శ్రీ కిళింబం నూకారెడ్డిగారు నాయకత్వం వహించ వచ్చారు.

చన్నయ్యపాలెంలో కలరా

9 మంది మరణం

కారాపాడు, ఫిబ్రవరి 19

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా కారాపాడు శివారు చన్నయ్యపాలెం గ్రామంలో కలరాఉధృతంగా ఉన్నది తొమ్మిదిమంది చనిపోయారు. మరో ఎనిమిదిమందికి వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది.

సల్లగొండ జిల్లా :

గ్రామ గ్రామాన ఊరేగింపులు, సభలు

నల్లగొండ తాలూకాలో భూసంస్కరణల ప్రచార దళాల పర్యటన విశేషాలు

(విశాలాంధ్ర విలేఖరి)

నల్లగొండ, ఫిబ్రవరి 20

నల్లగొండ తాలూకా ముశంపల్లి, పులిపాల, పెద్దకొండారం ప్రాంతాలలో భూ సంస్కరణల వారోత్సవాలు పెద్ద ఎత్తున జరిగాయి.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ కంచరకుంట్ల రామచంద్రారెడ్డిగారి నాయకత్వాన ముశంపల్లి ప్రాంతి ప్రచారదళం ఫిబ్రవరి 15వ రమూల్ పురం మంచి యాత్రను ప్రారంభించింది. 50 మంది సభ్యులుగల ఈ దళం ఎర్రజెండాలతో, దప్పులతో ఊరూరా ఊరేగింపులు జరిపింది.

రమూల్ పురం నుంచి బయలుదేరిన ఈ దళం అన్నారెడ్డిగూడెం, వెల్లపల్లి, మూపులపల్లి, వర్లగోరారం, దేవ్వరుపురం పర్వతగిరి, కివగల్లు, బొమ్మెపల్లి, పైలారం, లింగోటం, పులిబావిడి, శ్రీరావారిగూడెం, సుంకిరెడ్డిగూడెం, చెట్లచెన్నారం మున్నగు గ్రామాలలో పర్యటన జరిపింది.

వెల్లపల్లి, దేవ్వరుపురం, లింగోటం, చెట్లచెన్నారం గ్రామాలలో బహిరంగసభలు జరిపారు

ప్రతి గ్రామంలోను పేదప్రజలు ప్రచారదళానికి మనఃపూర్వకమైన స్వాగతమిచ్చి, ఆతిథ్య మొసగారు.

పలువెలప్రాంతం :

తాలూకా కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు శ్రీ కె. వి. జగన్మో

శిస్తు వసూళ్ళకై రైతుల ఇళ్ళు జప్తు

మామిడిపల్లి, ఫిబ్రవరి 20

సాంబేపేట తాలూకా బాపట్లపిర్కా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఈనెల 16వ తేదీ మామిడిపల్లికి వెళ్ళి, శిస్తుకోసం ముగ్గురు నిరుపేద రైతుల ఇళ్ళను జప్తు చేశారు. మూడుకుర్చీలు, ఒక రిక్షా తుంపు, ఒక ఇత్తడిచెంబు, రెండు టీ గ్లాసులు, మూడు కప్పులు స్వాధీనపరచుకొన్నారు.

కనబడుటలేదు

రేవేంద్రపాడు గ్రామకాపురస్తుడు కాటూరు గురవయ్య మతిస్థిరము లేక 8 రోజులక్రితం యింటినుండి వెళ్ళిపోయినాడు. వయస్సు 44 సంవత్సరాలు. సంగీతం మాత్రమే వున్నది. నుదుట కాల్చిన మచ్చ. బన్నీనమాత్రమే వున్నది. కాడ మెలలో తాయెత్తు లున్నవి. కాడ తెలిసిన క్రింది అడ్రసుకు తెలుప ప్రార్థన.

కాటూరు వెంకయ్య,
రేవేంద్రపాడు - గుంటూరుజిల్లా.

ప్రకటన

గుంటూరు జిల్లాబోర్డు తాలూకు 1949 మోడల్ ల్యాండ్ రోవర్ (11-98 H. P) ది 2-3-59 తేదీ మధ్యాహ్నం గం 11-30 లకు గుంటూరులోని జిల్లాబోర్డు ఆఫీసువద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. ఆసక్తిగల పాటదార్లు జిల్లా బోర్డు ఆఫీసులో అందుబాటులోనున్న షరతులకు కట్టుబడి యుండవలెను. ఇతర వివరాలు జిల్లా బోర్డు ఆఫీసునుండి పొందవచ్చును.

ఆర్. సి. మాణిక్యం
స్పెషల్ ఆఫీసరు తరపున
జిల్లాబోర్డుఆఫీసు-గుంటూరు,17-2-59

తొండరు నోటీసు

భీమవరం తాలూకా దిర్వుమర్రు పంచాయితీ ఏరియాలో రు. 11340 లు అంచనా విలువగల ఆరుపనులు చేయించుటకు ది 4-3-1959 తేదీ సాయంకాలము 5 గంటల లోగా సదరు పంచాయితీ ప్రెసిడెంటు గారికి టెండర్లు దాఖలు చేయవలసినదిగా కోరడమైనది.

(1) యనమదుర్రు వానలు 4/4 పద్ధతంగా నిర్మించుట డిపాజిట్టు రు. 190/- (2) యనమదుర్రు వానలు 6/6 పద్ధతంగా నిర్మించుట డిపాజిట్టు రు. 190/- (3) అల్లూరివారి చెరువు మరమ్మతు చేయుట డిపాజిట్టు రు. 180/- (4) గొల్లవానిచిప్ప చెరువుకు రేవునిర్మించుట డిపాజిట్టు రు. 80/- (5) తూర్పుపేట చెరువుకు రేవునిర్మించుట డిపాజిట్టు రు. 80/- (6) పాతూరు కుమ్మర చెరువుకు రేవు నిర్మించుట డిపాజిట్టు రు. 80/-.

వివరములు, షరతులు ఆఫీసు పని వేళలలో దిర్వుమర్రు పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

భోగిరెడ్డి ముత్యాలరావు,
ప్రెసిడెంటు.
దిర్వుమర్రు 20-2-1959.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు జనరల్ మేనేజరు, యస్. సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, పోస్టు, ఆంధ్రప్రదేశ్ అనే వారికి అడ్రసు చేయబడిన సీల్డు టెండర్లు 19-2-59 తేదీవరకు తీసుకోబడి 21-2-59న తెరువబడును.

క్రమ సం.	వివరాలు	ధరావతు	పనూరు విలువ	ఎర్నెస్ట్ మొత్తం పనూరు విలువలో 1%	పని పూర్తి కావలసిన కాలం
		మండవరి	రూ	రూ.	1959
1.	60 'డి' క్లాస్ క్వార్టర్లు	ప్రాంతం తొండూరు కాలరీస్	1,20,000	1200/-	డిసెంబరు నెల ఆఖరు లోగా
2.	50 'డి' క్లాస్ క్వార్టర్లు	,,	1,20,000	1200/-	,,
3.	46 'డి' క్లాస్ క్వార్టర్లు	,,	1,10,400	1104/-	,,

ఎర్నెస్ట్ మొత్తమును నగదురూపంలోగాని లేక ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలోగాని మేనేజర్, యస్. సి. కం. లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారితోగాని, లేక ది ఏజెంటు, తొండూరు కాలరీస్, జెల్లంపల్లి వారితోగాని డిపాజిట్ చేసి రశీదును టెండరుతోపాటు జతచేసి పంపవలెను. అలా రశీదుతో పంపని టెండర్లు చెల్లవు.

జయంపొందిన టెండరుదారు, అగ్రిమెంటు బాండు సంతకం చేయునపుడు పనూరు ఎస్టిమేటు మొత్తములో 1% ను అదనంగా ఎర్నెస్ట్ డిపాజిట్‌ను చెల్లించవలసి యుండును.

టెండరు ఫారం, ప్లాన్, స్పెసిఫికేషన్లు, మరియు షెడ్యూల్ ఆఫ్ క్వాంటిటీస్ హైదరాబాద్‌లో నున్న సెక్రటరీస్ ఆఫీసునుండిగాని లేక మేనేజర్, యస్. సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, లేక ఏజెంటు తొండూరు కాలరీస్, జెల్లంపల్లి వారినుండిగాని సెట్ కి రు 5/-లు చెల్లించి పొందవచ్చును.

జెనరల్ మేనేజరు, ఏకారణాలు తెలియజేయనవసరం లేకుండానే, ఏ టెండరునైనను పూర్తిగా లేక భాగంగా ఆమోదించుటకు, లేక దేనినైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు అధికారం కల్గియున్నారు.

జెనరల్ మేనేజరు, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం (పోస్టు), ఆంధ్రప్రదేశ్.

భూసంస్కరణల ప్రచారయాత్ర:

దళ నాయకులకు పూలమాలలతో స్వాగతం

వరంగల్ తాలూకా సంగెం పిర్కాలో ప్రజల ఆదరణ

పర్వతగిరి, ఫిబ్రవరి 19

వరంగల్ తాలూకా సంగెంపిర్కాలో శ్రీ అజామీరా టూర్యా, శ్రీ గాండ్ల మలయ్యగార్లు నాయకత్వాన 60 మంది కార్యకర్తలు పర్వతగిరి, దౌలత్‌నగరం నుండి 2 గ్రామాలు పాదయాత్రచేశారు.

ఈ దళానికి చింతనెక్కొండ గ్రామంలో ఘనస్వాగతమిచ్చారు. ప్రజలు యాత్రాదళ నాయకులకు పూలమాలలు వేశారు. కొగ్గూరు గ్రామంలో దళం నినాదాలు యిస్తూ సాగిపోతుంటే "ఎదురునీళ్ళు" పోశారు. ప్రజలుకూడ పూలదండలు పాల్గొన్నారు. తరువాత బహిరంగసభ జరిగింది. శ్రీ టూర్యా ఉపన్యసించారు.

వరంగల్ తాలూకా అయినవోలు రెవెన్యూ సర్కిల్‌లో ఉప్పుగల్ కమ్యూనిస్టు కార్యకర్తలు 12 మంది ఈనెల 16వ తేదీన దళంగా బయలుదేరి నశికల్, రఘునాథపల్లె, తమ్మడపల్లె, మానూరు, ఉప్పుగల్ గ్రామాలలో భూ సంస్కరణల ప్రచారయాత్ర జరిపారు. ప్రతి గ్రామంలోను ప్రజలు దళం గ్రామాలలోనికి రాగానే చాలా ఆప్యాయతతో ఆహ్వానించారు. పని జరుపు డప్పులతో ఎదురెళ్ళి స్వాగతం ఇచ్చారు. దళసభ్యులు యాత్ర పూర్తి చేసుకొని 18 వ తేదీ సాయంత్రానికి ఉప్పుగల్ చేరుకున్నారు.

ఆ రాత్రి బహిరంగసభ జరిగింది. 1500 మంది హాజరైనారు. సభానంతరం నెమరికొండ ఎల్లారెడ్డి దళంవారు బుర్రకథ చెప్పారు.

సభలో తాలూకా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. మోహన్‌రావు గారు భూసంస్కరణలను గురించి మాట్లాడారు.

పాల్వాయిలో 4000 మందితో సభ

భూసంస్కరణల వారోత్సవ సందర్భంగా ఈనెల 16వ తేదీన చేవరకొండ తాలూకా పాల్వాయి గ్రామంలో 4,000 మందితో సభ జరిగింది. పెదముదిగల్లు, గుడిపల్లి పిర్కాల ప్రజలు రైతులు, కూలీలు 15-16 మైళ్ళ దూరంనుండి జెండాలు కట్టుకొని ఎర్ర బెండాలు, డప్పులు, కొమ్ములతో పూలదండలు జరుపుతూ సభకువచ్చారు.

దున్నేవాడికే భూమి, అనేనినాదం మిన్నుముట్టింది.

తెలంగాణ పట్టణాన్నే మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపచేయాలని, రు 3,600 నికరాదాయంకచ్చే భూమిని గరిష్టపరిమితిగా నిర్ణయించాలని తీర్మానాలు చేశారు.

నేటి కార్యక్రమంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి శ్రీ పురుషోత్తం నారాయణరావు, తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ పల్లా పర్వతరెడ్డిగార్లు పాల్గొన్నారు.

చింతపల్లి పిర్కాలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో పాల్గొన్న, తుపాకి గుండుకు గురియై అసువులు కోల్పోయిన అమరజీవి శ్రీ కొప్పం రామచంద్రంగారికి నోపోట్లు అర్పించడంతో సభ ముగిసింది.

శ్రీ రాఘవరెడ్డి దళంవారు వైజ్ఞానిక ప్రదర్శనలు ఇచ్చారు.

పార్టీ కార్యకర్తలకు పాల్వాయి గ్రామ రైతులు భోజన వసతులు కల్పించారు.

పామర్రుదళం

20 గ్రామాలలో 46 మైళ్ళు పాదయాత్ర

గుడివాడ, ఫిబ్రవరి 20

గుడివాడతాలూకా పామర్రు దళం ఈ నెల 17 వ తేదీన భూసంస్కరణల ప్రచారయాత్ర ప్రారంభించింది. ప్రథమంలో 30 మంది క్రమేణ 150 మంది వరకు దళంలో పాల్గొన్నారు. 19 వ తేదీతో దళయాత్ర ముగిసింది.

తాలూకా వ్యవసాయకూలీ నాయకులు శ్రీ తిరపైటనుబ్బారావు, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పుట్టగుంటు సుబ్బారావు, తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ రాపోళ్ళ హనుమంతరావుగార్లు దళానికి నాయకత్వం వహించారు.

వీరు పామర్రు వగైరా ఏడు గ్రామాలు తిరిగి 17 వ తేదీ రాత్రి తిమ్మవరూడిలో బహిరంగసభ జరిపారు.

కొండపర్రు, వగైరా అయిదు గ్రామాలలో ప్రచారంపూర్తిచేసి 18వ తేదీ రాత్రి గొల్వేపల్లిలో బహిరంగసభ జరిపారు.

చిన పాలపూడి వగైరా అయిదు గ్రామాలలో ప్రచారంచేసి కనుమూరు గ్రామంలో బహిరంగసభ జరిపారు.

దళం యాత్రజరిపిన గ్రామాలన్నిటిలోను గ్రూపుమీటింగులు, బహిరంగ సభలద్వారా భూసంస్కరణలపై నాయకులు చెప్పిన ప్రసంగాలకు ప్రజలు చాలాఉత్సాహంగా విన్నారు. ప్రతి గ్రామంలోను రైతులు, వ్యవసాయ కూలీలు దళాలకు స్వాగతం చెప్తూ దళాలకు అన్నివిధాలా తోడ్పడ్డారు. దళంలో వయోవృద్ధులతోసహా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

వెంట్రుప్రగడ, సందివాడ పిర్కాల దళం

గుడివాడ, ఫిబ్రవరి 20

గుడివాడ తాలూకా వెంట్రుప్రగడ, సందివాడ పిర్కాల యాత్రాదళం ఈ నెల 19 వ తేదీ వెంట్రుప్రగడ గ్రామంలో భూసంస్కరణల ప్రచారయాత్ర ప్రారంభించింది. ఈ దళంలో వందమంది సభ్యులు వున్నారు.

దళ ప్రచారాన్ని కృష్ణాజిల్లా యూనియన్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ వి. వి. రావుగారు ప్రారంభించారు.

దళానికి తాలూకా రైతునాయకులు శ్రీ గాదిరెడ్డి రామకృష్ణారెడ్డి, శ్రీ కోపరాజు సుబ్బారావు, శ్రీ వేములపల్లి గాంధిగార్లు నాయకత్వం వహిస్తున్నారు.

ఈదళం వెంట్రుప్రగడ, లక్ష్మీపురం, కొర్నిపాడు, వానపాముల, రావులపాడు, దింటకుర్రు, గుర్విందగుంట, మహేశ్వరపురం గ్రామాలలో ప్రచారంచేసుకుంటూ 19 వ తేదీరాత్రి పాములపాడు చేరింది.

పాములపాడులో రాత్రి బహిరంగసభ జరుపబడింది. సభకు శ్రీ సూరపనేని రాజయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ గాదిరెడ్డిరామకృష్ణారెడ్డిగారు భూసంస్కరణల ఆవశ్యకతను గురించి వివరించారు. వైనా రైతాంగం సాధించిన విజయాలను, కేరళ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని గురించి మాట్లాడారు.

శాస్త్రి కమ్యూనిస్టు నాయకులు శ్రీ మర్రుపూడి చంద్రశేఖరరావుగారు నాగపూరు కాంగ్రెసు తీర్మానాన్ని వివరించారు. శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం తెచ్చే చట్టంలో లోపాల్ని వివరించారు. సక్రమ భూసంస్కరణలను సాధించటానికి తీవ్ర ఆందోళన సాగించాలని ప్రబోధించారు.

వీరపల్లిదళం యాత్ర ముగింపు

గన్నవరం, ఫిబ్రవరి 20

గన్నవరం తాలూకా వీరపల్లి బ్లాక్ భూసంస్కరణల దళం 14 వ తేదీన ప్రారంభించి, 19 వ తేదీలో తన ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేసింది. ఉంగుటూరులో ఊరేగింపు, బహిరంగసభతో యాత్ర ముగిసింది.

చిన్న, పెద్ద గ్రామాలు కలిపి మొత్తం 30 గ్రామాలలో 'దున్నేవానికే భూమి' మొదలైన నినాదాలు మార్మ్రోగాయి.

చిరివాడ గ్రామానికి చెందిన 75 సంవత్సరాల వృద్ధు కోడెబోయిన కోటయ్యగారు, బండారు గూడెం గ్రామానికి చెందిన 60 ఏండ్ల వృద్ధ వరణుకూరి మిదల్‌గారు దళంతోబాటు కాలినడకను ప్రయాణం చేశారు.

ఈ దళం యాత్ర ప్రారంభించింది మొదలు ముగించేవరకు అఖిలభారత కిసాన్‌సభ కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావుగారు ప్రచారకార్యక్రమంలో ప్రముఖపాత్ర వహించారు.

ఈదళం 18వ తేదీ మధ్యాహ్నం నందమూరు నుంచి బయలుదేరి మధిపాడు, ఎలుకపాడులలో ఊరేగింపులు జరిపి సాయంత్రానికి వెన్నిపాడు చేరుకొన్నది. రాత్రి శ్రీ మానికొండంగుబ్బారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ నండూరి ప్రసాదరావుగారు ఉపన్యసించారు.

19 ఉదియం బయలుదేరి నాగవరప్పాడు, వెల్నూతల, తుట్టగుంట, పొణుగుమాడు గ్రామాలలో ఊరేగింపులు, గ్రూపు మీటింగులుజరిపి ఉంగుటూరు చేరుకొన్నది.

ఉంగుటూరులో ప్రజలు దప్పు వాయిద్యాలతోను, కోలాటపు జట్టుతోను ఎంతో ఉత్సాహంతో పరానికి ఎదురువచ్చి ఊరేగింపులో పాల్గొన్నారు ఊరేగింపు అనంతరం బహిరంగసభ జరిగింది.

ఈదళం 'విశాలాంధ్ర' భూసంస్కరణల ప్రత్యేక సంచికలు 200 కాపీలు అమ్మింది.

చల్లపల్లి పిర్కాలో

మొవిదేవి, ఫిబ్రవరి 19

చల్లపల్లిపిర్కా తూర్పుప్రాంతంలో భూసంస్కరణల ప్రచార యాత్రాదళం ఈ నెల 19 వ తేదీ తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చంద్రరామలింగయ్య, సెక్రటేరియట్ సభ్యులు శ్రీ మాలెంపాటి భాస్కరరావుగార్ల నాయకత్వాన మైక్‌తో చల్లపల్లినుండి ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ఈ దళంలో 100 మంది వున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో 600 స్కూళ్లు ప్రభుత్వపరం

ఏలూరు, ఫిబ్రవరి 20

పశ్చిమ గోదావరిజిల్లాలో 600 ప్రాథమిక పాఠశాలల మేనేజర్లు తమ పాఠశాలలను ప్రభుత్వానికి స్వాధీనం చేయడానికి అంగీకార పత్రాలు వ్రాసియిచ్చినట్లు స్పెషల్ డి. ఇ. ఓ. శ్రీ పి. ఆదినారాయణగారు ఇక్కడ తెలియజేశారు.

పాఠశాలల వివరాలు ఇవి. యస్. వి. మిషన్ పాఠశాలలు 200, జి. డి. యస్. పాఠశాలలు 100, ఇతర మేనేజిమెంట్లు 300.

ఆర్కనైజర్ కమిటీ స్కూలును డాక్టరు బి. వి. జి తిలక్‌గారు, ఎలాంటి నష్టపరిహారం కోరకుండా ప్రభుత్వపరం చేశారు.

తిరువూరు తాలూకాలో 100 స్కూళ్ళు స్వాధీనం

తిరువూరు, ఫిబ్రవరి 20

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలోని 108 ఎయిడెడ్ స్కూళ్ళలో 100 స్కూళ్ళను ప్రభుత్వ స్వాధీనం చేయడానికి మేనేజర్లు అంగీకార పత్రాలు వ్రాసి ఇచ్చారు.

ఆస్కూళ్ళ వివరాలు 26 సి.ఎం.ఎస్. స్కూళ్ళు, 1 ఎల్ ఎం మిషన్ స్కూలు, 7 నాన్-టీచర్ - మేనేజర్ స్కూళ్ళు, 66 టీచర్ - మేనేజర్ స్కూళ్ళు.

ఈ సందర్భంలో ఫిబ్రవరి 15వ తేదీన తిరువూరులో జిల్లా ప్రత్యేక విద్యాశాఖాధికారి శ్రీ జి. గోపాలకృష్ణన్ అధ్యక్షతను సభ జరిగింది. మేనేజర్లు, టీచర్ - మేనేజర్లు, క్రిస్టియన్ డెంట్లు సభకు హాజరైనారు.

తిరువూరు రేంజి స్కూళ్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. డి. ఎస్. విలియం పరిచయ వాక్యాలలో సభ ప్రారంభమైంది. మేనేజర్లు తమ స్కూళ్లను ప్రభుత్వానికి స్వాధీనపరచవలసిందిగా సభాధ్యక్షులు విజ్ఞప్తిచేశారు. మేనేజర్లు అందుకు ఏకగ్రీవంగా అంగీకరించారు.

శ్రీ విలియం వందన సమర్పణతో సభ ముగిసింది.

వెంటనే 20 స్కూళ్ళ స్వాధీనానికి ఒప్పుదల

జగ్గయ్యపేట తాలూకాలో

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట తాలూకాలో 20 ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళు మేనేజరు తమ స్కూళ్ళను వెంటనే ప్రభుత్వ స్వాధీనం చేయడానికి అంగీకరించారు.

తాలూకా ఎలిమెంటరీ పాఠశాలల మేనేజర్లు సమావేశం ఈనెల 18 వ తేదీన జగ్గయ్యపేటలో జరిగింది. స్కూళ్ళపై ప్రభుత్వయాజమాన్యంవల్ల కలిగే ఉపయోగాలను జిల్లావిద్యాశాఖాధికారి వివరించారు. అందుపై సమావేశానికి వచ్చిన 41 మంది మేనేజర్లు ఒప్పుకున్నారు. అయితే 21 మంది రకు మిమతి అధికారుల అనుమతి పొందిన తరువాత చెప్తామన్నారు. 20 మంది మేనేజర్లు వెంటనే స్వాధీనం చేయడానికి అంగీకరించారు. ఉపాధ్యాయులు తమ హర్షాన్ని తెలిపారు.

తిరువూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయసభ

తిరువూరు, ఫిబ్రవరి 20

తిరువూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయసంఘం జనవరి కౌన్సిల్ సమావేశం తిరువూరులో శ్రీ డి. జేనిక్ గారి అధ్యక్షతను యీ నెల 14, 15 తేదీలలో జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులలో సహా ముప్పదినలుగురు హాజరైనారు.

విజయవాడలో జనవరి 24, 25 తేదీలలో జరిగిన రాష్ట్ర విస్తృత సమావేశం విశేషాలను తాలూకా సంఘ కార్యదర్శి సమీక్ష చేశారు

మార్చి నెలాఖరునకు అన్ని సెంటర్లలో నూటికి నూరుమందిని సభ్యులుగా చేర్పించాలని, ఏప్రిల్ నెలలో తాలూకా మహాసభను విజ్ఞప్తి పేటలో జరపాలని నిర్ణయించారు. మహాసభ బాధ్యతలను నిర్వహించుటకుగాను ఏడుగురితో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

లోయర్ గ్రేడుకు రు 45/- లు, హయ్యర్ గ్రేడుకు రు 45-2-75, సెకండరీగ్రేడుకు 55-3-100-4-120 లను కనీస స్కేలుగా అమలుజరపాలని ఆంధ్రప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

అసమర్థతనా?

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు శ్రామిక వర్గ సమావేశం ఫిబ్రవరి 27, 28 తేదీలలో గుంటూరులో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

లేఖ

సైకిల్ రిక్షాల సమస్య

మహాశయా,

సైకిల్ రిక్షాలలో ఒకరిని మించి ఎక్కించుకోవడం కార్మికుల ఆరోగ్యానికి ప్రమాదకరం.

పాటిమానవుడు త్రొక్కే రిక్షాలో ప్రయాణం చేయడం మానవ సమాజానికి విరుద్ధం అనడానికి సందేహం లేదు. అయితే, ప్రస్తుత నిరుద్యోగ పరిస్థితులలో ఇది సహించక తప్పదు.

3000 రిక్షాలున్న విజయవాడలో తొమ్మిది వందల రిక్షాలకు మాత్రమే లైసెన్సులు ఈయడం నిరుద్యోగానికి, లంచగొండి తనానికి దారితీసేమాట నిజం. మిగిలినవారికి వెంటనే లైసెన్సులు యివ్వాలి.

ఇంక, ఒకరికంటె ఎక్కువమందిని రిక్షాలో ఎక్కించుకోకూడదనే విషయం.

అసలు ఒకరిని ఎక్కించుకొని రోడ్డు దుమ్ములో రిక్షా త్రొక్కడమే ఆరోగ్యానికి మంచిదికాదు. అందులోను ఒకరిని మించి ఎక్కించుకోవడం అంటే ఇద్దరికే కాకుండా అర, పాతిక బరువుల పిల్లలుకాని, సామాను కాని మొత్తం రిక్షాబరువు ఎక్కువ అవుతుంది. దానితో రిక్షా త్రొక్కే కార్మికుడు చాలా ఆయాసంతో త్రొక్కుగూరోడ్డు దుమ్ము పీల్చుకొంటూ చివరికి ఆరోగ్యాన్ని పాడుచేసుకొంటున్నాడు.

కాసేపు అదులో ఉంటే తప్ప ఒక్కరిని మించి ఎక్కించుకోమని రిక్షా కార్మికులు అనడం ఆచరణలో అసాధ్యం.

ఏదో పొరపాటుగా విసప్పటికి కార్మికుల ఆరోగ్యానికి అత్యవసరమైన ఈ నిషేధాన్ని ప్రభుత్వమే విధిస్తే దాన్ని విమర్శించడం, వ్యతిరేకించడం, చాలా ప్రమాదకరమైన విషయం. ఇది కార్మికుల ఆరోగ్యానికి హానికరం.

ఇద్దరే కాకుండా కొంచెమా గొప్పో బరువుతీసుకొని 8-10 మైళ్ళుకూడా చెమట్లు కార్చుకొంటూ రిక్షాలు త్రొక్కడం కోసం జనం చూస్తూనే ఉన్నాం. కార్మికులకు తమ శారీరకశక్తే మూలధనం. ఆ శక్తిని, ఆరోగ్యాన్ని పోగొట్టుకొంటే, పుష్టికరమైన ఆహారంకాని, సరియైన వైద్యంకాని లేక నానాటికి తీసికట్టే - పొడైపోతున్నారు.

రిక్షా త్రొక్కలేక, ఇతరపని దొరక్క చివరకు కళ్ళాలవల్ల స్వగ్రామాలు చేరుకొంటున్నారు.

కాబట్టి ఈ విషయమై రిక్షాకార్మిక సోదరులు, ఆ సంఘాలతో సంబంధాలున్నవారు దూరదృష్టితో ఆలోచించి, ఒకరిని కంటె అధికంగా ఎక్కించుకో కూడదన్న నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపేటట్టు చూడాలి. దీనిని వ్యతిరేకించడం ఆత్మహత్యతో సమానం.

ఒకరినికంటె ఎక్కువగా ఎక్కించుకొనకపోతే డబ్బు నష్టం వస్తుందని చాలామంది అభిప్రాయం. ఆదాయం కొంచెం తక్కువ వచ్చినా కూడా ఆరోగ్యం దృష్ట్యా ఇద్దరిని ఎక్కించుకో కూడదు. అసలు ఆదాయం మొత్తం మీద చెప్పుకోతగినంత నష్టం రాదని నా అభిప్రాయం. వీరు చేతకానివారు.

1. ఇప్పటి అమలులోఉన్న పద్ధతి ఒకరితో పోటీపడి ఇంకొకరు ఇద్దరిని ఎక్కించుకోరు కదా!

2. అయితే, ఇద్దరికి రెండు రిక్షాలకు భద్రుపెట్టడం ఇష్టంలేనివారు నూటికి పదిమంది అసలు రిక్షాలే ఎక్కడుండా డబ్బులు మిగుల్చుకోవచ్చని నడచి వెళ్ళవచ్చు. లేదా కొంతమంది జట్కాలు పెట్టుకోవచ్చు. (అప్పుడు జట్కాలు అతనికి పని కలుగుతుందిగా!) కాని నూటికి 80-90 మంది పల్లెమందులాగ అలవాటైన రిక్షా ప్రయాణం ఒకటి రెండు రోజులు తర్జించినా, తరువాత మామూలుగానే ఉపయోగిస్తారు. అంటే, ఇదివరలో నూరుకిక్షాలు ఉపయోగించే నూరుజంటల్లోను పది, ఇరవై జోళ్ళరిక్షాలుఉపయోగించకపోయినా, మిగతా 80 - 90 జోళ్ళు 160 - 180 రిక్షాలు ఎక్కుతాయి. అంటే నూరు రిక్షాలకు బదులు 160-180 రిక్షాలకు పని తగులుతుంది.

అయితే ఈలెక్కలు పూర్తిగా సరికాకపోవచ్చు. కాని యిప్పటికంటే ఎక్కువసార్లు రిక్షాలకు పనితగుల్తుందనడానికి సందేహంలేదు. అందుచే ఆదాయం యిప్పటికంటె తగ్గడానికి బదులు ఎక్కువే రావచ్చు.

3. ఇప్పుడు ఇద్దరిని ఎక్కించుకొని వెళ్ళే ప్రయాణానికి ఇకముందు ఒక్కరినే ఎక్కించుకొని వెళ్ళే తక్కువ డబ్బు ఇస్తారని చాలామంది భయం. ఇప్పుడుఇచ్చేదేచాలాస్వల్పం. ఇందులో ఇంకా తగ్గిస్తారని నాకు నమ్మకంలేదు. రిక్షా కార్మికులు సోరులేనివాళ్ళయి, బతికానివాళ్ళయితే తప్పకుండా తగ్గిస్తారు. కాని కార్మికులు వారి సంఘాలు జాగరూకతతో ఉంటే ఇది జరగదు. మొదట కొద్దిరోజులు తగ్గినా తరువాత మామూలు రేటు పుచ్చుకోవచ్చు. అసలు ఇద్దరం ఎక్కేంతదా అని ఇప్పుడు దడుచుకొని ఎంత ఎక్కువ ఇస్తున్నారంటాను!

ఒకరికంటె ఎక్కువమందిని ఎక్కించుకోవడం ఆత్మహత్యా సదృశం అని, ఆర్థికంగానూడా నష్టం ఉండదని, కొన్నిచోట్ల ఆర్థికంగానూడా మొత్తం మీద లాభం రావచ్చని కొంత డబ్బు నష్టంవచ్చినాకూడా ఈ నిషేధం కార్మికులశ్రేయస్సుకు చాలా అవసరం అని నా మనవి.

డాక్టరు చెరికాని వెంకట రామారావు
ఎల్. ఎం. అండ్ ఎస్

ప్రకటన

కైకలూరుతాలూకా కాగడపూడి గ్రామములో కరిమి అన్నపూర్ణమ్మగారు అనుభవించుచున్న భూమి యందు ఆమెధర్మదిన 29-5-59 ప్రానిన విల్లు శిక్షా శీర్షికాలపు పాకుమాత్రమే యున్నది. అనరతమును సైదారి కుమార్డు లక్ష్మయ్య కుటుంబీకులు నర్వహక్కులు గలవారలు యున్నారు గాన ఆదిడలో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు చేయకూడదని, అని తెల్పనగి యిందుమూలముగా తెలియ తెలియ జేయడమైనది.

లేటు పరిమి లక్ష్మయ్య కుటుంబీకులు
సైద వారసుల తరపున
(సం) పరిమి భానుమూర్తి,
పెదకాకానపూడి, కైకలూరుతాలూకా,
22-2-59

పశుసమాచారాలు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు శ్రామిక వర్గ సమావేశం ఫిబ్రవరి 27, 28 తేదీలలో గుంటూరులో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

శిరోజములు నెరవకుండా తీవిగా వయస్సు పెరుగుట

లోమ రూరిగా నలుపు చేయుటాలనట్టి నెరసిన శిరోజములుండవు!
లోమ రంగు కాదు, ఇది శిరోజములను సహజంగా నలుపు చేయుట్టిది, అంతేగాక సహజ కొవద పదార్థములతో గూడియున్న హేర్ డ్రెస్సర్ ఎంతో ఆహ్లాదకరంగా పరిమళమొనర్చ బడినట్టిది కూడాను!

లోక ప్రసిద్ధయిన శిరోజములను నలుపు చేయుట్టిది

సోల్ ఏజెంట్లు ఎమ్. ఎమ్. ఖంబట్టా లా, అహమదాబాద్-1.
ఏజెంట్లు సి. నరోత్తమ్ అండ్ కో., బొంబాయి-2.

ఏజెంట్లు విజయ మెడికల్ సిండికేట్, విజయవాడ, విశాఖపట్నం.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు జనరల్ మేనేజరు, యస్. సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, పోస్టు, ఆంధ్రప్రదేశ్ అనే వారికి అడ్రసు చేయబడిన సీల్డు టెండర్లు 19-2-59 తేదీవరకు తీసుకోబడి 21-2-59న తెరువబడును.

క్రమ సం.	వివరాలు	ధరావతు	పనూరు విలువ	ఎర్నెస్ట్ మొత్తం పనూరు విలువలో 1%	పని పూర్తి కావలసిన కాలం
		మండవరి	రూ	రూ.	1959
1.	60 'డి' క్లాస్ క్వార్టర్లు	ప్రాంతం తొండూరు కాలరీస్	1,20,000	1200/-	డిసెంబరు నెల ఆఖరు లోగా
2.	50 'డి' క్లాస్ క్వార్టర్లు	,,	1,20,000	1200/-	,,
3.	46 'డి' క్లాస్ క్వార్టర్లు	,,	1,10,400	1104/-	,,

ఎర్నెస్ట్ మొత్తమును నగదురూపంలోగాని లేక ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలోగాని మేనేజర్, యస్. సి. కం. లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారితోగాని, లేక ది ఏజెంటు, తొండూరు కాలరీస్, జెల్లంపల్లి వారితోగాని డిపాజిట్ చేసి రశీదును టెండరుతోపాటు జతచేసి పంపవలెను. అలా రశీదుతో పంపని టెండర్లు చెల్లవు.

జయంపొందిన టెండరుదారు, అగ్రిమెంటు బాండు సంతకం చేయునపుడు పనూరు ఎస్టిమేటు మొత్తములో 1% ను అదనంగా ఎర్నెస్ట్ డిపాజిట్‌ను చెల్లించవలసి యుండును.

టెండరు ఫారం, ప్లాన్, స్పెసిఫికేషన్లు, మరియు షెడ్యూల్ ఆఫ్ క్వాంటిటీస్ హైదరాబాద్‌లో నున్న సెక్రటరీస్ ఆఫీసునుండిగాని లేక మేనేజర్, యస్. సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, లేక ఏజెంటు తొండూరు కాలరీస్, జెల్లంపల్లి వారినుండిగాని సెట్ కి రు 5/-లు చెల్లించి పొందవచ్చును.

జెనరల్ మేనేజరు, ఏకారణాలు తెలియజేయనవసరం లేకుండానే, ఏ టెండరునైనను పూర్తిగా లేక భాగంగా ఆమోదించుటకు, లేక దేనినైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు అధికారం కల్గియున్నారు.

జెనరల్ మేనేజరు, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం (పోస్టు), ఆంధ్రప్రదేశ్.

కృష్ణాజిల్లాలో గ్రాంటు స్కూళ్లు వెంటనే ప్రభుత్

ఆర్. టి. సి. కార్మికుల, ప్రయాణీకుల ఇబ్బందులు

తీర్చాలని ప్రభుత్వానికి శాసనమండలిలో పలువురు విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 21

కృష్ణాజిల్లా బస్సు రవాణా జాతీయ కరణబిల్లుకు శాసనమండలిలో ఇంచుమించు అన్ని పక్షాలవారూ తమ ఆమోదం తెలియజేశారు.

కాని ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను, కార్మికుల తదుపర్యాంటున్న సమస్యలను, బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వట్టం మొహిద్దీన్, ఆర్. టి. సి. లో కార్మికులకు నిర్ణయించిన కనీసవేతనం 19/- రూ.లని, ఇంతకన్న అన్యాయం వేరొకటి ఉండదని విమర్శించారు. హనుమంతరావు కమిటీ సూచించిన కనీసవేతనంకన్నా ఈ మొత్తం ఎంతో తక్కువని అన్నారు.

హనింకా ఇలా అన్నారు:

"ఒకేరకమైన పనిచేసే కార్మికులకు రెండు రకాల జీతాల స్కేళ్ళను నిర్ణయించడం మరొక అన్యాయం. కాంట్రాక్టుగా నియమింపబడిన కార్మికులకు ఇచ్చే జీతం వేరు, పాత వారికి ఇచ్చే జీతం వేరు. ఇలాంటి అరుగడతాలను తొలగించాలని ముఖ్య మంత్రిని విజ్ఞప్తి చేస్తున్నాను.

బస్సురూట్లను జాతీయం చేసినందు వల్ల నిరుద్యోగులయిన మోటారుకార్మికు లందరిని ప్రభుత్వం ఆర్. టి. సి. సర్వీసులో చేర్చుకోలేదు. జాతీయకరణవల్ల ఉద్యోగాలు పనికూడా నష్టంకలుగకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి".

శ్రీ కాళోజీ నారాయణరావు బస్సు రవాణా జాతీయకరణను సమర్థించారు. కాని యీ సభ్యుడు ఎవరైనా కోర్టుకు వెళ్ళదలుచుకుంటే మంత్రి, వారికి ఆ హక్కు లేకుండా చేయడం ప్రభుత్వానికి భావ్యం కాదన్నారు.

శ్రీ వై. యస్. రావు (సో) బిల్లు సూత్రాలకు తమ ఆమోదం తెలియజేశారు. అయితే, కృష్ణాజిల్లాలో బస్సు రవాణాజాతీయంచేయడంలో ప్రభుత్వం కొంతకు ప్రయోజనాలు సాధించే ఉద్దేశ్యముందని అనుమానించవలసి వస్తుందన్నారు.

తరువాత ప్రసంగించిన శ్రీ బాచిన సుబ్బారావు బస్సు రూట్లను వేలంవేయడం లాభదాయకమని సూచించారు.

శ్రీ కొల్లా వెంకయ్య (క-ప్ర) కూడ బస్సురూట్లను వేలంవేయాలనిఅన్నారు. ఇలాంటి విషయంలో ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడానికి మొగ్గుతున్నారనే అనుమానాలకు తావివ్వకూడదని విజ్ఞప్తిచేశారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, బస్సు ప్రయాణీకులకు అదనపు సౌకర్యాలు కలిగించాలని కోరారు. విద్యార్థులకు కన్సెషన్ టికెట్లుయివ్వడం, స్టాండుకద్దకు బస్సులువచ్చిన తరువాత కాక ముందే ప్రయాణీకులకు టికెట్లు ఇవ్వడం, ప్రయాణీకులకు అదనంగా షెడ్లు కట్టించడం మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

శ్రీ జి. భాపనయ్య (క-ప్ర) ప్రసంగిస్తూ ఒక చిన్న కంపెనీకాదు మొక్క వెంటతీసుకొనిపోతే, దానికి 7 అణాలు లగేజి వసూలుచేస్తున్నారని, ఇదెక్కడి రేటని ప్రశ్నించారు. దోకలలో బస్సులు అగినచోట సామానులు దింపడానికి, బస్సులపైకి సరకులెత్తడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయించాలని అన్నారు.

శ్రీ కళా వెంకట్రావు చర్చకుసమాధానం చెప్తూ, సభ్యులు వివరించిన ఇబ్బందులనుగుర్తించి ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

బిల్లును సభ ఆమోదించింది.

ప్రపంచంలో కల్లా పెద్ద విద్యుత్ కేంద్రం

మాస్కో, ఫిబ్రవరి 21

ప్రపంచంలోకల్లా బ్రహ్మాండమైన దర్నుల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని సోవియట్ యూనియన్ నెలకొల్పనున్నది. ఈ కర్మాగారం 2,400,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతానికి ప్రపంచంలో కల్లా పెద్ద విద్యుత్ కర్మాగారం అమెరికాలోని క్రిస్టల్ లో వుంది. ఇది 16,000,00 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేస్తోంది.

బ్లాక్ కమిటీ ఏర్పాటులో అపకతవకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20

బ్లాకుకమిటీలకు ప్రతిగ్రామం నుంచి సాధారణంగా ఒకరికి మించి ఎక్కువమందిని నామినేట్ చేయరాదని కిల్టెర్లకు ప్రభుత్వం సూచించినదని ప్రణాళికామంత్రి శ్రీ వి. బి. రాజుగారు ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఒక గ్రామంలోని నలుగురిని బ్లాకు కమిటీకి నామినేట్ చేసిన ఉదంతాన్ని ఒక సభ్యుడు పేర్కొనగా ఆ విషయం తాను పరిశీలిస్తానని మంత్రి హామీ యిచ్చారు.

హిందిని కేంద్రప్రభుత్వ అధికార భాషగాను, ప్రాంతీయ భాషలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అధికార భాషలుగాను చేసే విషయంలో ఆంధ్ర ప్రభుత్వంతో కేంద్రం సంప్రదించిందా అని శాసనసభలో కమ్యూనిస్టు - ప్రజాతంత్రపక్ష సభ్యుడు శ్రీ కాశిరెడ్డి చేసిన ప్రశ్నకు "లేదని" ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు

కమ్యూనిస్టు ప్రజాతంత్రపక్ష సభ్యుడు శ్రీ అల్లూరి వెంకటరామరాజుగారు చేసిన ఒక ప్రశ్నకు రెవెన్యూమంత్రి జవాబిస్తూ, ఆంధ్ర ప్రాంతంలోని శిస్తు రెమిషన్ నిబంధనలను తెలంగాణాకు విస్తరింపచేసే విషయం రెవెన్యూ బోర్డు పరిశీలిస్తున్నదన్నారు.

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న బియ్యంధరలు

ఈ యేడు 40 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయినట్టు అంచనా

విజయవాడ, ఫిబ్రవరి 21

ఈ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తం ఉత్పత్తి అయిన బియ్యం 40 లక్షల టన్నులవరకు ఉంటుందని రాష్ట్ర రైస్ మిల్లు తమకు అందిన సమాచారాన్ని బట్టి అంచనా వేస్తున్నారు. ఇందులో 8-10 లక్షల టన్నులవరకు రాష్ట్రం వెలుపలికి ఎగుమతి చేయడానికేమి, ప్రభుత్వం కొనుగోలు చేయడానికేమి వీలుంటుందని అంచనా.

కాని పంట ఎన్నడూలేనంత పండినట్లు తెలుస్తున్నప్పటికి విజయవాడ, తాడేపల్లిగూడెంవంటి కేంద్రాలలోనే బియ్యం ధర రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ 8, 10 రోజుల్లోనే 8 మణుగుల బియ్యం బస్తా ధర 4 రూపాయలు పెరిగింది. ఫిల్లీభోగాలు, ఇతర సన్నరకాలు బస్తా (8 మణుగులు) 65 రూపాయలు పలుకుతోంది.

ప్రైవేటు వ్యాపారులు కేరళకు ఇప్పటికి 8 వేలటన్నుల బియ్యం పంపించారని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు.

స్థానికకేంద్ర ఆహార కార్యోద్యోగి మిల్లర్లనుండి ఇప్పటికి 25 వేల టన్నులు సేకరించారు. దీన్ని మిల్లర్లు వెచ్చి కలగానే అమ్మారని తెలుస్తోంది.

వరంగల్లుజిల్లా రాజకీయ మహాసభ

పత్రికా విలేఖరుల వాకౌట్

వరంగల్లు, ఫిబ్రవరి 22

వరంగల్లులో ఫిబ్రవరి 21న ప్రారంభమైన జిల్లా రాజకీయ మహాసభ నుంచి పత్రికా విలేఖరులంతా వాకౌట్ చేశారు.

ఈ మహాసభ నిర్వాకులు పత్రికా విలేఖరులపట్ల ప్రదర్శించిన అనుచిత వైఖరికి నిరసన సూచకంగా విలేఖరులు వాకౌట్ చేశారు.

ఆదిలాబాద్‌లో పంచాయితీ ఎన్నికలు

రైతుసంఘ కార్యకర్తల ప్రచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 22

త్వరలో జరుగబోతున్న పంచాయితీ ఎన్నికల సందర్భంలో ఆదిలాబాద్ తాలూకాలో రైతుసంఘ కార్యకర్తలు ప్రచారం ప్రారంభించారు ఇప్పటికి అనేక గ్రామాలలో ప్రచారం పూర్తి చేశారు.

తిమ్మి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో జిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ రామకృష్ణశాస్త్రి, తదితరులు గ్రామ పంచాయితీల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

బొంబాయి ప్రభుత్వనిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 20

సహకార వ్యవసాయాన్ని గూర్చి నాగపూర్ కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని అమలుజరిపేనిమిత్తం బొంబాయి ప్రభుత్వం వచ్చే శాసనసభా సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టనున్నదని ముఖ్యమంత్రి శ్రీ చౌహాన్ తెలియజేశారు.

విళంబినామ సంవత్సర చాంద్రమాన మాఘమాసం

పూర్ణిమ మ. 2-59

మఘ రా. 7-34

కృశ్చేవ్ - మార్షిలన్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

సోవియటుదేశాలమధ్య స్నేహసంబంధాలు బలపడి, పెంపొందడంకు తోడ్పడగలదని ఆశిస్తున్నాము. ఆ విధంగా ఇది అంతర్జాతీయ సంబంధాలు మెరుగుకావడానికి తోడ్పడి, ప్రపంచశాంతి పరిరక్షణకు దోహదకరం కాగలదని ఆశిస్తున్నాము."

సరదాగా ఇష్టాగోష్ఠి

విందు సందర్భంలో కృశ్చేవ్, మార్షిలన్‌లు చాల సరదాగా ఇష్టాగోష్ఠి జరుపుకున్నారు. ఇద్దరినీ కలిపి ఫోటోలు తీసుకోడానికి అరాటపడిన వారికోసం నవ్వుతూ కలిసినిల్చున్నారు

విందులో మద్యపాన లేపలేదు. సోడాలాంటి మినరల్ పానీయాలు మాత్రమే ఇచ్చారు. "సోవియట్‌లో మద్యపానాన్ని బాగా తగ్గించివేయడానికి తంటాలు పడుతున్నామని మార్షిలన్‌తో చెప్పండి" అని కృశ్చేవ్ దుభాషీని కోరారు. "ఈ మినరల్ పానీయాలు మూర్ఖులకు చాలమంచిదనికూడా చెప్పండి" అన్నారు.

ఉభయ ప్రధానుల సంభాషణలు

ఈ విందుకు ముందూ, ఆ తరువాతా కూడా కృశ్చేవ్, మార్షిలన్‌లు సంభాషణలు జరిపారు.

మార్షిలన్ మాస్కోచేరిన రెండు గంటలకే ఉభయప్రధానులూ సంభాషణలు ప్రారంభించారు.

ఈ సంభాషణలు కృశ్చేవ్ పతన మందిరంలో 40 నిమిషాలసేపు సాగాయి. బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్, సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోలు కూడా ఈ సంభాషణల్లో పాల్గొన్నారు.

అక్కడ నుండి ఉభయులూ కలిసి విందుకు వెళ్ళారు.

విందునుండి ఉభయ ప్రధానులూ కలిసి మాస్కో సమీపంలోని ప్రభుత్వ విడిది భవనానికి వెళ్ళారు. వారిద్దరూ విందులో అనుకున్న దానికన్నా 40 నిమిషాలు ఎక్కువసేపు గడిపారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్, మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్ పాట్రిక్ రీలీ, తదితర బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులూ, సోవియట్ ప్రధాన ఉపప్రధానులు మికోయాన్, ఫ్రోల్ కోజ్లోవ్‌లు, కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు అలెక్సికిరిచెన్‌కో, రష్యన్ ఫెడరేషన్ ప్రధాని డిమిత్రిపోల్యాన్‌స్కీ, లండనులోని సోవియట్ రాయబారి జేకబ్ మాలిక్ మొదలయినవారుకూడా ఈ ప్రభుత్వ విడిది భవనానికి వెళ్ళారు. వీరంతా రేపు చాలవరకు అక్కడే ఉంటారు. రేపు రాత్రి మాస్కోకు తిరిగి వస్తారు.

నాగార్జునసాగర్ విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె

విజయపురి, ఫిబ్రవరి 19

నాట్లు మాసాలనుండి రాయబారాలు జరిపినప్పటికీ తమ కోర్కెలు అంగీకరించవంచున నిన్నటినుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టులోని విద్యుచ్ఛక్తి కార్మికులందరూ సమ్మె ప్రారంభించారు.

నిన్న కార్మికులందరూ ఊరేగింపు జరిపి తమ కోర్కెలు నెరవేర్చేవరకు సమ్మె సాగిస్తామని నినాదాలు యిచ్చారు. ఆ తరువాత బహిరంగసభ జరిపారు.

కుడికాలువ కార్మికుల సమ్మె

నాగార్జునసాగర్ కుడికాలువ కార్మికులు ప్రారంభించిన సమ్మె జయప్రదంగా 8వ రోజునగూడా సాగుతోంది. 17వ తేదీన సుమారు 1500 మంది కార్మికులు విజయపురి ఇరుప్రాంతాలలో బ్రహ్మాండమైన ప్రదర్శనజరిపి కాలువ చీఫ్ ఇంజనీయరు ఆఫీసుకువెళ్ళి తమ కోర్కెలను నిగా బాలద్వారా తెలియజేశారు. తరువాత దక్షిణ విజయపురిలో బహిరంగ సభ జరిగింది. ప్రదేశ్ లేబర్ యూనియన్‌కు చెందిన శ్రీ మోటూరి పరంధామయ్య, జాతీయ లేబర్ యూనియన్ తరఫున శ్రీ ఇన్నయ్య, కాలువ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కె. కోటయ్య, ప్రదేశ్ లేబర్ యూనియన్ స్థానికశాఖ కార్యదర్శి శ్రీ అప్పిరెడ్డి వివిధ బ్రాంచిలకు చెందిన కార్మికులు ఐక్యంగా పోరాడవలసిన అవసరతను గురించి మాట్లాడారు.

పుట్లు చెరువులో కలరా

పుట్లచెరువు, ఫిబ్రవరి 10

కృష్ణాజిల్లా పైడిటూరు తాలూకా పుట్లచెరువు గ్రామంలో రెండురోజులు నుంచి "కలరా" వ్యాధి ప్రారంభమైంది. సుమారు 10 మంది చనిపోయారు.

లోక్‌సభ విశేషాలు

కోర్బా బొగ్గుగనులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

సోవియట్ సహాయంతో అభివృద్ధి చేయనున్న కార్బో బొగ్గుగనులు తృతీయ ప్రణాళికా కాలంలో ఎక్కువ ఉత్పత్తి చేస్తాయని, లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు. సోవియట్ సహాయంతో కార్బోకర్గ్ లోని వాషరీ కర్మాగారాన్ని కూడ నెలకొల్పనున్నామని తెలిపారు.

ఉచిత, ప్రాథమిక విద్య

అన్ని రాష్ట్రాలలోను ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టేందుకై కేంద్రం తయారుచేసిన ముసాయిదాలోని ప్రధానాంశాలన్నింటికీ రాష్ట్రప్రభుత్వాలుస్థూలంగా అంగీకరించాయని నేడొక ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి శ్రీ మాలీ తెలిపారు.

కోయనా ప్రాజెక్టు

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ శ్రీ గోరే అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్తూ, కోయనా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికై అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకువారు భారతదేశానికి అప్పు యిచ్చే విషయమై పరిశీలించడానికి అంగీకరించారని తెలియజేశారు. ఇంకా సంప్రతింపులు ప్రారంభం కాలేదన్నారు.

ఎన్నికల ఖర్చులు

ఎన్నికల్లో ఖర్చును బాగా తగ్గించేందుకు తీసుకోవాల్సిన అనేక చర్యలనుగూర్చి ఎన్నికల సంఘంవారు పరిశీలిస్తున్నారని న్యాయశాఖా ఉపమంత్రి తెలిపారు.

"భారత ఆయుధ చట్టం"

గత 80 సంవత్సరాలుగా పడివుంటున్న భారత ఆయుధ చట్టాన్ని పూర్తిగా మార్చి కొత్త చట్టాన్ని రూపొందించవలసిందిగా కోరుతూ స్వతంత్ర సభ్యుడు శ్రీ ఉమాచరణ్ పట్నాయక్, ఒక అధికార బిల్లును ప్రవేశపెట్టారు.

రామగిరివద్ద బంగారు గనులు

పరిశీలన జరుగుతున్నట్లు శాసనమండలిలో వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 21

అనంతపురం జిల్లాలోని రాయగిరి ప్రాంతంలోని బంగారుగనుల విషయంలో ప్రభుత్వం సవివరమైన దర్యాప్తు సాగిస్తున్నదని శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కమ్యూనిస్టు ప్రజాతంత్ర పక్ష సభ్యుడు శ్రీ వి. సదాశివన్ చేసిన ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు.

ప్రాథమిక దర్యాప్తులో శుభసూచన లెన్నో కన్పించినవని ముఖ్యమంత్రి అన్నారు.

కౌలుదారీ చట్టంక్రింద దరఖాస్తులు

కమ్యూనిస్టు ప్రజాతంత్ర పక్ష సభ్యుడు శ్రీ కొల్లా వెంకయ్యగారు చేసిన ఒక ప్రశ్నకు రెవెన్యూ మంత్రి జవాబిస్తూ, సరళమైన కాలంలో సం 4086 మంది కౌలుదార్లు తహశీల్‌దారులకు దరఖాస్తులు పెట్టుకొన్నారనీ, 1663 దరఖాస్తుల విషయంలో కౌలు నిర్ణయించడమైనదనీ, 804 దరఖాస్తులను నిరాకరించడమైనదనీ చెప్పారు.

నెల్లూరుజిల్లా పొదలకూరు బ్లాకులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 1957 ఏప్రిల్ నుంచి కిరువుభత్యం హెచ్చింపును అమలు జరిపే విషయం ఆలోచిస్తామని విద్యామంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. ఈ ఉపాధ్యాయులకు1958 మార్చినుంచి మాత్రమే కిరువుభత్యం హెచ్చింపును ఎందుకు వర్తింపచేశారని శ్రీ ఎస్. రాజకృష్ణయ్యగారు వేసిన ప్రశ్నకు జవాబిస్తూ విద్యామంత్రి పై విధంగా తెలిపారు.

శ్రీ సదాశివన్‌గారు వేసిన ప్రశ్నకు విద్యామంత్రి జవాబిస్తూ, పాఠ్యగ్రంథాల జాతీయకరణ పథకం క్రింద మొత్తం 2,65,000 ప్రతులు అచ్చువేశామనీ, ఈ గ్రంథాల ప్రచురణకు ప్రభుత్వం మొత్తం రు1,18,000 ఖర్చుచేసిందనీ, కాగా ఇప్పటికి వాటిపై 1,07,756 రాబడి వచ్చిందనీ వెల్లడించారు. మరికొన్ని ప్రాంతాల నుంచి జమాఖర్చుల వివరాలు అందివలసివున్నవన్నారు. ఈ గ్రంథాలపై ప్రభుత్వానికి లాభం వస్తుందని మంత్రి అన్నారు. వచ్చే సంవత్సరం పాఠ్యగ్రంథాలను సకాలంలో విద్యార్థులకు అందివ్వగలమని మంత్రి అభయమిచ్చారు. (పి. పి.)

టిటో - నాజర్ సంప్రతింపులు

కైరో, ఫిబ్రవరి 21

నిన్న కైరోవచ్చి బ్రహ్మాండమైన స్వాగతం అందుకున్న యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో విశ్వ అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాజర్‌తో నేడు సంప్రతింపులు ప్రారంభించారు.

ఇండోనేషియా, భారత, బర్మా, లంక దేశాల్లో పర్యటనానంతరం మార్షల్ టిటో భార్యా సమేతంగా కొన్నాళ్ళ కిందట బయలుదేరిన విషయం పాఠకులకు తెలిసినదే.

బహిరంగసభలో నాజర్ ప్రసంగం

సిరియా ఈజిప్టులు రెండూకలిసి విశ్వ అరబ్బు రిపబ్లిక్‌గా ఏర్పడి నేటికి ఏడాది పూర్తి అయింది.

ఈ సందర్భంలో కైరోలోని జమూరియా చౌకలో అయిదు లక్షల మందితో గొప్ప సభజరిగింది. నాజరూ, తదితరముఖ్యులతోపాటు, టిటోకూడా ఈ సభలో పాల్గొన్నారు.

తూర్పుపట్టిన దేశాలమధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతూన్న ప్రస్తుత పరిస్థితిలో క్రియాత్మక తటస్థ విధానాన్ని అనుసరించడమే విశ్వ అరబ్బు రిపబ్లిక్ విధానమని నాజర్ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు.

వాషింగ్టన్ నుండిగాని, లండన్ నుండిగాని, మాస్కో నుండిగాని తామేమీ ఉత్తరువులు తీసుకోబోమన్నారు.

సిరియా కమ్యూనిస్టులను ఖండిస్తూ డిసెంబరు 28వ తేదీన పోర్ట్ సయీద్‌లో ప్రసంగించిన తరువాత తాను సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కి ఒక వ్యక్తిగత జాబును పంపానని నాజర్ ఈ సభలో వెల్లడిచేశారు. సిద్ధాంత విభేదాలున్నప్పటికీ లెక్కచేయకుండా అరబ్బురిపబ్లిక్‌కి సోవియట్ పెద్దఎత్తున ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదాలర్పిస్తూనూ, ఇతర విషయాల్లో తన ప్రభుత్వపు వైఖరిని వివరిస్తూనూ తానా జాబు రాశానని తెలిపారు.

"విశ్వ అరబ్బు రిపబ్లిక్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోనే ఉద్దేశం సోవియటుకు లేదు"నని తెలుపుతూ ఆ జాబుకి కృశ్చేవ్ నుండి గతరాత్రే జవాబు అందిందని నాజర్ తెలిపారు.

"విశ్వ అరబ్బు రిపబ్లిక్ సోవియట్ నుండి దూరమవుతున్నదనీ, పశ్చిమ రాజ్యాలవైపు మొగ్గుతున్నదనీ, నన్ను పడగొట్టడానికి కృశ్చేవ్ నిశ్చయించుకున్నారనీ, విదేశవార్తాసంస్థలు ప్రచారం చేస్తున్నాయి. ఈ వదంతులను పూర్తిగా ఖండించడం నావిధ్యుక్త ధర్మమని భావిస్తున్నాను. కృశ్చేవ్ తన జాబులో ఇదే ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు.

"సిద్ధాంత విభేదాలున్నప్పటికీ అరబ్బు రిపబ్లిక్, సోవియట్ దేశాలమధ్య మైత్రిని పెంపొందించడం విషయంలో ఉభయుల దృక్పథం ఒక్కటిగానే ఉండడం నాకెంతో సంతోషంగా ఉంది" అని నాజర్ అన్నారు.

సిరియా కమ్యూనిస్టులను అరబ్బు జాతీయత విచ్ఛిన్నకులని ఖండిస్తూ పోర్ట్ సయీద్‌లో డిసెంబరు 23న తానుచేసిన ప్రసంగం వివరాలను నాజర్ మరొకసారి ప్రస్తావించారు.

"సోషలిస్టు-అరబ్బు ప్రజాతంత్ర - సహకార సమాజిక వ్యవస్థ సంస్థాపనే విశ్వ అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వలక్ష్యం" అని నాజర్ తెలిపారు.

తూర్పుకిగాని పశ్చిమానికిగాని, మితవాదంవైపు గాని అతివాదంవైపు గాని, మొద్దబ్బాయిదనీ మా విప్లవం తొలిరోజు నుండీ స్పష్టం చేస్తూనే ఉన్నాము" అని అన్నారు.

కృశ్చేవ్ జాబులోనుండి ఈదిగువ అంశాలను నాజర్ తన ప్రసంగంలో ఉదహరించారు

"మన ఉభయదేశాలమధ్యనున్న సత్సంబంధాలు పశ్చిమాసియా రంగంలో శాంతి భద్రతలను కాపాడడంలో చాల ముఖ్యమయిన పాత్రను నిర్వహించాయి.

"సామ్రాజ్యవాద శక్తులను ప్రతిఘటించి శాంతిసాధన కోసం మనం సాగించే పోరాటంలో ఈ పరస్పర సంబంధాలను మరింత బలపరచడానికే నేను సదా కృషి చేస్తున్నాను.

"ఈ విషయంలో సిద్ధాంత విభేదాలను ప్రక్కన పెట్టడానికి కూడా మేము ప్రయత్నిస్తూ వచ్చాము.

"మన రెండు దేశాలమధ్యనున్న ఈ సిద్ధాంత విభేదాలను తమ కుతంత్రాలకు సాధనాలుగాఉపయోగించుకోడానికి, మనమైత్రికి శత్రువులయినవారు ప్రయత్నిస్తున్నారు.

"మీదేశంలోని రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ మీపట్లా, మీరు నిలనిస్తున్న మీ దేశంపట్లా మా వైఖరి మారదు.

"మీకు కావలసిన సహాయాన్ని చిత్తశుద్ధితో అందజేస్తున్నాము. ఇక ముందుకూడా ఇలాగే చిత్తశుద్ధితో మీకు సహాయం చేస్తూ ఉంటాము."

పంజాబులోని భాషా సమస్యకు సుస్థిర పరిష్కారం సాధించాలని పంజాబు ప్రభుత్వం పట్టుదలగా వున్నదని పంజాబు మంత్రి విద్యాలంకార్ అన్నారు.

బోధనా భాషలు

కేంద్ర మంత్రులకు వినతి పత్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

ప్రాంతీయ భాషలను, హిందీ భాషను వెంటనే బోధనా భాషలుగా ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర హోంమంత్రికి, కేంద్ర విద్యామంత్రికి ఆంధ్ర విద్యార్థి ప్రతినిధివర్గం వినతిపత్రాలు సమర్పించింది.

ఢిల్లీ వెళ్ళిన ఈ ప్రతినిధి వర్గానికి శ్రీ శంకరరావు కపిశెటి నాయకత్వం వహించారు.

అస్సాం సూనె శుద్ధి కర్మాగారం

అస్సాం సూనెశుద్ధి కర్మాగారం 1961 మొదట్లో ఉత్పత్తి ప్రారంభింపనున్నదని సూనె శాఖ మంత్రి శ్రీ మాలవ్యా లోక్‌సభలో లిఖితరూపక సమాధానంలో తెలియజేశారు.

మెండరు నోటీసు

1959 - 60 సం॥ నకు సీతానగరం పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్ క్యాంటీన్ నడుపుటకు సీల్డు టెండర్లు "కార్యదర్శి పి. డబ్ల్యు. డి. వర్కర్స్ యూనియన్, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్, సీతానగరం, తాడేపల్లి (పోస్టు), గుంటూరుజిల్లా"కి. 28-2-59 తేదీ లోపుగా చేరుకట్టు కోరబడుచున్నవి. మిగతా వివరములు ప్రతిరోజు సాయంత్రం 5 గం॥ లకు పై ఆఫీసుయొద్దనైన కోర్కొనినవారి ద్వారా తెలుసుకొనవచ్చును. టెండరు దరఖాస్తు దూష్లికేటుతో పంపవలెను.

దంటు రామిరెడ్డి,
కన్వీనర్.

పాయరంగా లాటరీ - మరిలీపట్నం

ప్రకటన

20-2-59 తేదీన తీయవలసిన డ్రా, ఎలాంటి పుస్తకములు, టికెట్ పుస్తకములు గవర్నమెంటు వారి పెకింగ్‌కు వెళ్లుటవల్ల ఆటకేయబడినది. ఎలాంటి పుస్తకములు, టికెట్ పుస్తకములు పెకింగ్ అయివచ్చిన వెంటనే డ్రా తీయబడును. గాని ఎల్లరకు తెలియతేయడమైనది.

(సం) పెనుగొండ రంగారావు,
ప్రొప్రయిటర్.

కొనండి → జనసేవక్ కాలిజోళ్లు

మన్నిక

చౌక

ఫ్యాషన్‌లకు

వ్యాపార వివరములకు రాయండి

ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్.. 17 ది మాల్ - అగ్రాకంటోన్మెంట్.

లెక్సిన్ పామురాటకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

మైక్రో - థెరాపీ - స్పెషాలిటీస్

తయారు చేయువారు:

లెక్సిన్ లేబరేటరీ, మిహిజాం (S P.) ఇండియా-

దక్షిణ ఇండియాకు సోల్ ఆర్గనైజర్లు అండ్ డిస్ట్రిబ్యూటర్లు:

చారియర్స్

0997, రాజా మొదలిస్ట్రీట్, సికింద్రాబాదు

మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రములలో ఏజంట్లు కావలెను.

Publicity Arts.

ప్రకటన

అడ్రసు మార్పు

మా విజయవాడ బ్రాంచి ఆఫీసు ఫిబ్రవరి 23, 1959 నుండి ఈ క్రింది అడ్రసునందు వుండును.

మనికొండ వెంకట నరసింహంగారి బిల్డింగ్
10/100 మెయిన్ రోడ్, విజయవాడ - 1

మీ రవసరమయ్యే బ్యాంకింగ్ సర్వీస్‌కు మా వద్దకు దయచేయండి

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము : 1908) హెడ్డాఫీసు : బరోడా

యస్. యం. భోక్షే, జనరల్ మేనేజరు



ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

ముద్రణకర్తలు: [illegible] (అధ్యక్షులు) కాళ్ళకూరి నారాయణరావు, ఏటుకూరి బలరామమూర్తి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, [illegible]